కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 16, సెప్టెంబర్ 2026 16 పేజీలు





పోలీస్ స్టేషన్లపై దాడులు తీవ్రంగా ఖండిస్తున్నాం

విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్, మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల హక్కుల రక్షణ కోసం రిజర్వేషన్ 6 నుండి 10 శాతం పెంచారు.. రిజర్వేషన్ పెంపు పై సెప్టెంబర్ 17 న కే టీ ఆర్ ఆదేశాల మేరకు ప్రతి తండాలో కెసిఆర్ కు క్షీరాభిషేకం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి డైరెక్షన్ లో దాడులు జరుగుతున్నాయి..

- రాష్ట్రంలో రేవంత్ రెడ్డి డైరెక్షన్ లో దాడులు..
- పోలీస్ స్టేషన్ లో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..
- దాడి చేసిన వారిపై తక్షణమే కేసు నమోదు చేయాలి..

2 లో





2లో

సింగరేణిలో మహిళలకు భద్రత కరువు?

అప్రెంటిస్ యువతికి వేధింపుల ఆరోపణలు

గనిలోనూ.. బయటా వెంటాడిన వేధింపులు?

ఫిర్యాదుల వ్యవస్థ ఎక్కడ?

యువతి మృతితో బయటపడ్డ డొల్లతనం

గోదావరిఖని, ప్రభాతవార్త: బొగ్గు గనుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని సింగరేణి యాజమాన్యం తరచూ చెబుతుంది. కానీ కార్మికులు, ఉద్యోగులు, అప్రెంటిస్ శిక్షణార్థుల వ్యక్తిగత భద్రత విషయంలో పరిస్థితి ఎలా ఉంది? గోదావరిఖని లెనిన్‌నగర్‌లో 20 ఏళ్ల యువతి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన ఘటన ఈ ప్రశ్నకు సమాధానం కోరుతోంది. ప్రేమ పేరుతో ఇద్దరు వ్యక్తులు తన కుమార్తెను వేధించారని ఆమె తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిలో ఒకరు సింగరేణి ఆర్జీ1 ఏరియాలోని 2ఇంక్లైన్‌లో ఓవర్‌మ్యాన్‌గా పనిచేస్తున్న వ్యక్తి కావడం మరింత ఆందోళన కలిగిస్తోంది.



ఖాళీ అవుతోన్న ఖని!

గోదావరిఖని, ప్రభాతవార్త: ఒకవైపు సింగరేణి బొగ్గు గనులు.. మరోవైపు ఎన్‌టీపీసీ విద్యుత్తు కేంద్రం.. ఆర్ఎఫ్‌సీఎల్ ఎరువుల కర్మాగారం.. చుట్టూ అనుబంధ పారిశ్రామిక కార్యకలాపాలు. వేలాది మందికి ఉపాధి.. భారీ స్థాయిలో జీతాలు.. పెన్షన్లు.. అయినా రామగుండం పట్టణంలో వ్యాపార రంగం మాత్రం ఆశించిన స్థాయిలో విస్తరించడం లేదు. పరిశ్రమల పరిమాణానికి తగినట్లుగా స్థానిక మార్కెట్ బలపడక పోవడం వెనుక అసలు కారణాలపై చర్చ మొదలైంది. రామగుండం ఆర్థిక వ్యవస్థకు భారీ పరిశ్రమలు బలమా? బలహీనతా? రెండూ అన్నదే ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తే కనిపించే వాస్తవం. ఉద్యోగాల ద్వారా ఆదాయం వస్తోంది. కానీ ఆ ఆదాయం ఎంత మేరకు స్థానికంగా తిరుగుతోంది? ఏ రంగాల్లో పెట్టుబడిగా మారుతోంది? కొత్త వ్యాపారాలకు ఎంత మేర మార్కెట్ లభిస్తోంది? అన్నదే ప్రశ్న....

- పరిశ్రమల నగరం.. వ్యాపారానికి కరువు?
- సింగరేణి, ఎన్‌టీపీసీ జీతాలపైనే మార్కెట్ ఆధారం
- సంపాదన ఇక్కడ.. ఖర్చులు ఇతర నగరాల్లో!
- అద్దెల మోతతో కొత్త వ్యాపారాలకు బ్రేక్
- యువత వలసతో స్థానిక మార్కెట్‌కు దెబ్బ

2 లో



రేవంత్ రెడ్డి ఇంట్లో.. జమ్మికుంట పూజారి



2లో

పోలీస్ స్టేషన్లపై దాడులు తీవ్రంగా ఖండిస్తున్నాం

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి డైరెక్షన్ లో దాడులు..
పోలీస్ స్టేషన్ లో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..
దాడి చేసిన వారిపై తక్షణమే కేసు నమోదు చేయాలి..
మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి..జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్, మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ ఉద్యమ నేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల హక్కుల రక్షణ కోసం రిజర్వేషన్ 6 నుండి 10 శాతం పెంచారు.. రిజర్వేషన్ పెంపు పై సెప్టెంబర్ 17 న కే టీ ఆర్ ఆదేశాల మేరకు ప్రతి తండాలో కెసిఆర్ కు క్షీరాభిషేకం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి డైరెక్షన్ లో దాడులు జరుగుతున్నాయి..పోలీస్ స్టేషన్ లో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..దాడి చేసిన వారిపై తక్షణమే కేసు నమోదు చేయాలి అని జీవన్ రెడ్డి అన్నారు.భారత దేశానికి 1947 స్వాతంత్రం వస్తే తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17 న స్వాతంత్రం వచ్చింది.కెసిఆర్ గిరిజనులు హక్కుల రక్షణ తోపాటు, స్వయం పాలన కోసం తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించారు.50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచకూడదనే ఇంద్ర సహాని కేసు ఉన్నప్పటికీ, గిరిజనుల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ 6 నుండి 10 శాతానికి పెంచి, న్యాయపరమైన చిక్కులు రాకుండా కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం నివేదిక పంపారు.గిరిజనుల రిజర్వేషన్ పెంపు ను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకుండా నాన్చడంతో తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ధైర్యముగా రిజర్వేషన్ అమలు చేస్తున్నారు.తెలంగాణ ఉద్యమంలో రాజకీయాలకు అతీతంగా గిరిజనులు ఉద్యమించారని, గిరిజనుల హక్కుల రక్షణ కోసం, కెసిఆర్ గిరిజనులకు 10 శాతానికి పెంచారు.కేసీఆర్ పెంచిన రిజర్వేషన్తో గిరిజనులు రాష్ట్రంలో ఏటా వైద్య రంగంలో 440 మంది డాక్టర్లు సీట్లు పొందుతున్నారు.ప్రస్తుతం ఆంధ్రా రాష్ట్రంలో కేవలం 6 శాతం మాత్రమే ఉంది. కేసీఆర్ గిరిజనుల కోసం రిజర్వేషన్ 6 శాతం నుండి 10 శాతానికి పెంచారు.కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయిన గిరిజను లకు హక్కులుకల్పించేందుకు కేసీఆర్ రిజర్వేషన్ 6 నుండి 10 శాతానికి పెంచారనీ గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు పోలీస్ స్టేషన్ లో కూడా రక్షణ కరువైంది.నేరంతో సంబంధం లేకపోయిన అరెస్టు చేయడం..సీ సీ కెమెరాలు ఉండ గా కాంగ్రెస్ గుండాలు పోలీసు విచారణ గదిలోకి వెళ్ళి దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నాం..రాష్ట్రంలో దాడులు రేవంత్ రెడ్డి స్క్రీన్ ప్లే, డైరెక్షన్ లో నడుస్తున్నాయి.కేటీఆర్ పిఆర్ఓను అరెస్టు చేసి పోలీసు స్టేషన్ లో దాడి చేయడం..పరోక్షంగా కేటీఆర్ పై కుట్ర పూరిత దాడి యే నని అన్నారు.దాడి చేసిన గుండాల పై తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 17 న ప్రతి తండా, గూడెంలలో క్షీరాభిషేకం చేయాలని జీవన్ రెడ్డి పిలుపు నిచ్చారు.జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్ మాట్లాడుతూ..ఉమ్మడి రాష్ట్రంలో ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కేసీఆర్ గిరిజనుల హక్కుల రక్షణ కోసం 6 నుండి 10 శాతం రిజర్వేషన్ పెంచారు.జీవన ప్రమాణలు పెందించేందుకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారు.గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి నీ అధికారికంగా నిర్వహించారు.గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకు తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చారు.కెసిఆర్ గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించారు.గిరిజనుల హక్కులు కాలరాస్తూ బడ్జెట్ కాగితాలకే పరిమితం చేస్తున్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గుండా రాజకీయం చేస్తున్నారు.రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజుకు దగ్గరలోనే ఉన్నాయి.సమావేశంలో వేంకటేశ్వర రావు,కొల్ముల రమణ, దేవేందర్ నాయక్, వొల్లం మల్లేశం, బర్కాం మల్లేశం, జున్ను రాజేందర్, తేలు రాజు, చందా రాధ కిషన్, సాయి, లచ్చవ్వ, మల్లేశ్వరి, సర్పంచ్ పొనగంటి మహేష్, శీలం సురేందర్, కళ్లేపల్లి దుర్గయ్య , ఆనంద్ రావు , తోట హరీష్ , చంద సాయి , అబ్దుల్ బారి, ప్రవీణ్, ప్రణయ్, నందు నాయక్, గుండా మధు, ధర్మయ్య బానోవత్ వసంత్ బానోవత్ తిరుపతి,హరి పాల్గొన్నారు.

ఖాళీ అవుతోన్న ఖని!

పరిశ్రమల నగరం.. వ్యాపారానికి కరువు?
సింగరేణి, ఎన్‌టీపీసీ జీతాలపైనే మార్కెట్ ఆధారం
సంపాదన ఇక్కడ.. ఖర్చులు ఇతర నగరాల్లో!
అద్దెల మోతతో కొత్త వ్యాపారాలకు బ్రేక్
యువత వలసతో స్థానిక మార్కెట్‌కు దెబ్బ

గోదావరిఖని, ప్రభాతవార్త: ఒకవైపు సింగరేణి బొగ్గు గనులు.. మరోవైపు ఎన్‌టీపీసీ విద్యుత్తు కేంద్రం.. ఆర్ఎఫ్‌సీఎల్ ఎరువుల కర్మాగారం.. చుట్టూ అనుబంధ పారిశ్రామిక కార్యకలాపాలు. వేలాది మందికి ఉపాధి.. భారీ స్థాయిలో జీతాలు.. పెన్షన్లు.. అయినా రామగుండం పట్టణంలో వ్యాపార రంగం మాత్రం ఆశించిన స్థాయిలో విస్తరించడం లేదు. పరిశ్రమల పరిమాణానికి తగినట్లుగా స్థానిక మార్కెట్ బలపడకపోవడం వెనుక అసలు కారణాలపై చర్చ మొదలైంది.రామగుండం ఆర్థిక వ్యవస్థకు భారీ పరిశ్రమలు బలమా? బలహీనతా? రెండూ అన్నదే ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తే కనిపించే వాస్తవం. ఉద్యోగాల ద్వారా ఆదాయం వస్తోంది. కానీ ఆ ఆదాయం ఎంత మేరకు స్థానికంగా తిరుగుతోంది? ఏ రంగాల్లో పెట్టుబడిగా మారుతోంది? కొత్త వ్యాపారాలకు ఎంత మేర మార్కెట్ లభిస్తోంది? అన్నదే ప్రశ్న....జీతం రోజున సందడి.. ఆ తర్వాత సాధారణమే!.....స్థానిక మార్కెట్ ప్రధానంగా సింగరేణి, ఎన్‌టీపీసీ వంటి సంస్థల ఉద్యోగులు, పెన్షనర్ల ఆదాయంపై ఆధారపడి ఉంది. జీతాలు, పెన్షన్లు జమయ్యే సమయంలో కొనుగోళ్లు పెరగడం.. ఆ తర్వాత మళ్లీ సాధారణ స్థితికి రావడం మార్కెట్ స్వభావంగా మారింది.వివిధ రంగాల నుంచి ఆదాయం వచ్చే నగరాల్లో మార్కెట్‌కు నిరంతర చలనం ఉంటుంది. రామగుండంలో మాత్రం కొద్దిమంది ప్రధాన వర్గాల ఆదాయంపై అధిక ఆధారపడటం వల్ల పరిశ్రమల్లో నియామకాలు తగ్గినా, పని దినాల్లో మార్పులు వచ్చినా, సెలవుల సమయంలో ఉద్యోగులు స్వస్థలాలకు వెళ్లినా స్థానిక వ్యాపారాలపై ప్రభావం పడే అవకాశం ఉంది.

సంపాదన ఇక్కడ.. ఖర్చు బయట!....

రామగుండం ప్రజలకు కొనుగోలు శక్తి లేదనే అభిప్రాయం పూర్తిగా సరైనది కాదు. అసలు సమస్య ఖర్చు చేసే ప్రదేశం. నిత్యావసరాలు, కూరగాయలు, సాధారణ వస్తువులు, హోటళ్లు, స్థానిక సేవలకు పట్టణ మార్కెట్‌కు ఆదరణ ఉంది. కానీ అధిక విలువైన వస్తువులు, ప్రముఖ బ్రాండ్ల ఉత్పత్తులు, ప్రత్యేక వైద్యం, ఉన్నత స్థాయి వినోదం, కుటుంబ షాపింగ్ వంటి అవసరాల కోసం కరీంనగర్, హైదరాబాద్ వంటి నగరాల వైపు వెళ్లే ధోరణి ఉంది.దీంతో స్థానికంగా సంపాదించిన ఆదాయంలో కొంత భాగం ఇతర నగరాలకు మళ్లుతోంది. స్థానిక మార్కెట్‌లో డబ్బు ఒకసారి తిరిగిన తర్వాత మళ్లీ అదే ప్రాంతంలో పెట్టుబడిగా మారే అవకాశం తగ్గుతోంది....అద్దెలు చెల్లించడానికే వ్యాపారమా?...కొత్త వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి

యువత ఉంటేనే కొత్త మార్కెట్....

రామగుండం భవిష్యత్ మార్కెట్‌కు మరో సవాలు యువత వలస. ఉన్నత విద్య, ఐటీ, ప్రైవేటు ఉద్యోగాలు, మెరుగైన జీవనావకాశాల కోసం యువత హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలకు వెళ్తోంది. మరోవైపు సింగరేణిలో పాత తరం ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్నారు. వారి స్థానంలో వచ్చే కొత్త తరం ఉద్యోగులు స్థానికంగానే స్థిరపడతారా? అన్నది మరో ప్రశ్న.యువత సంఖ్య తగ్గితే కేవలం జనాభానే తగ్గదు. కొత్త రకమైన వినియోగం, ఆధునిక సేవలకు డిమాండ్, కొత్త వ్యాపారాలపై ఆసక్తి కూడా తగ్గే ప్రమాదం ఉంటుంది.

కొత్త అవసరాలే.. కొత్త అవకాశాలు.....

అయితే పరిస్థితి పూర్తిగా నిరాశాజనకమేమీ కాదు. మారుతున్న జీవన విధానంతో స్థానికంగా కొత్త అవసరాలు పుట్టుకొస్తున్నాయి. ఆహార కేంద్రాలు, ఇంటి వద్దకు సరుకుల పంపిణీ, పెంపుడు జంతువుల సంరక్షణ, డిజిటల్ సేవలు, గృహ సేవలు, మరమ్మతు కేంద్రాలు, ఆరోగ్య-సౌందర్య సేవలు, పిల్లల శిక్షణ వంటి రంగాల్లో అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ భారీ పెట్టుబడి కంటే స్థానిక వినియోగదారుడి అవసరాన్ని గుర్తించడం కీలకం. రోజువారీ జీవితంలో తప్పనిసరి అయ్యే సేవను తక్కువ ఖర్చుతో, నాణ్యతతో అందించగలిగితే చిన్న వ్యాపారానికీ నిలదొక్కుకునే అవకాశం ఉంటుంది.

పరిశ్రమలు ఉన్నాయి..
అనుబంధ ఆర్థిక వ్యవస్థ శూన్యం.....

రామగుండం సమస్య పరిశ్రమలు లేకపోవడం కాదు. పరిశ్రమల చుట్టూ విస్తరించాల్సిన అనుబంధ ఆర్థిక వ్యవస్థ పూర్తి స్థాయిలో రూపుదిద్దుకోకపోవడమే అసలు ప్రశ్న.భారీ సంస్థలు ఉద్యోగాలను కల్పిస్తాయి. కానీ వాటి చుట్టూ చిన్న పరిశ్రమలు, సేవా సంస్థలు, సరఫరా వ్యాపారాలు, కొత్త పారిశ్రామికవేత్తలు, సాంకేతిక ఆధారిత సంస్థలు విస్తరించినప్పుడే ఆ ప్రాంత సంపదకు విస్తృతమైన ఆర్థిక చలనం వస్తుంది.రామగుండానికి పరిశ్రమల కొరత లేదు. కొరత ఉన్నది ఆ పరిశ్రమల సంపదను స్థానిక వ్యాపార వలయంలోకి తీసుకురాగల ఆర్థిక వైవిధ్యానికి....సింగరేణి జీతం వచ్చిన రోజున మాత్రమే మార్కెట్ కళకళలాడటం కాదు.. ఏడాది పొడవునా వ్యాపారం జరిగేలా స్థానిక ఆర్థిక వ్యవస్థ మారాలి. అప్పుడే రామగుండం కేవలం పరిశ్రమల నగరం కాకుండా స్వయం సమృద్ధి చెందిన వాణిజ్య కేంద్రంగా ఎదిగే అవకాశం ఉంటుంది.

సింగరేణిలో మహిళలకు భద్రత కరువు?

చదువు మధ్యలోనే ఆగిపోయింది. మృతురాలు అక్షిత రాణి గతంలో నస్పూర్‌లోని పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా చదువుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అదే కళాశాలలో లెక్చరర్‌గా పనిచేసిన జెట్టి నవీన్ ప్రేమ పేరుతో తన కుమార్తెను నిరంతరం వేధించాడని తండ్రి ఫిర్యాదులో ఆరోపించారు. కుటుంబ సభ్యులు పలుమార్లు మందలించినా పరిస్థితిలో మార్పు రాలేదని పేర్కొన్నారు. చివరకు కుటుంబం నివాసాన్ని మార్చుకోవాల్సి వచ్చిందని తెలిపారు.వేధింపుల ప్రభావం ఆమె చదువుపైనా పడిందని కుటుంబం చెబుతోంది. అనంతరం సింగరేణి ఆర్జీ1 ఏరియాలోని 2ఇంక్లైన్‌లో 12 రోజుల అప్రెంటిస్ శిక్షణకు వెళ్లిన సమయంలో అక్కడ ఓవర్‌మ్యాన్‌గా పనిచేస్తున్న బొమ్మకంటి రవికుమార్ కూడా ప్రేమ పేరుతో వేధించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

గని ప్రాంగణంలోనే రక్షణ లేదా?. ఇక్కడే సింగరేణి యాజమాన్యానికి కీలక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. అప్రెంటిస్ శిక్షణకు వచ్చే యువతుల వివరాలు, వారి భద్రత, శిక్షణ సమయంలో ఎదురయ్యే సమస్యలపై పర్యవేక్షణ ఎలా ఉంటుంది? మహిళా శిక్షణార్థులకు ప్రత్యేకంగా ఫిర్యాదు చేసే అవకాశం ఉందా? సంబంధిత అధికారులను నేరుగా సంప్రదించే వ్యవస్థ ఉందా? ఉంటే వేధింపుల ఆరోపణలు కుటుంబ ఫిర్యాదు స్థాయికి చేరే వరకు ఎందుకు గుర్తించలేకపోయారు? పని ప్రదేశాల్లో మహిళలపై వేధింపుల నిరోధానికి అంతర్గత ఫిర్యాదు వ్యవస్థలు ఉండాల్సిందే.

వేధింపుల నుంచి విషాదం వరకు : సెప్టెంబరు 12న ఉదయం తండ్రి అక్షిత రాణిని కంప్యూటర్ కేంద్రం వద్ద దింపి వెళ్లారు. సాయంత్రం ఫోన్ చేయగా గోదావరిఖని బస్టాండ్‌లో ఉన్నానని, ఇంటికి వస్తున్నానని చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే రోజు రాత్రి సుమారు 7 గంటలకు జెట్టి నవీన్ ఫోన్ చేసి పురుగుల మందు సేవించినట్లు సమాచారం ఇచ్చాడని తెలిపారు. అనంతరం ఆమెను కారులో ఇంటి వద్దకు తీసుకురాగా నోటి నుంచి నురుగు, వాంతులు రావడంతో కుటుంబ సభ్యులు గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈనె 13న సాయంత్రం మృతి చెందింది.

భద్రత అంటే గోడలు.. గేట్లు మాత్రమేనా? సింగరేణి గనుల్లో ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు విస్తృతంగా అమలు చేస్తామని యాజమాన్యం చెబుతుంది. అయితే మహిళలపై మానసిక వేధింపులు, వెంటపడటం, వ్యక్తిగత ఒత్తిళ్ల నుంచి రక్షణ కూడా భద్రతలో భాగమే. గనిలో యంత్రాల నుంచి రక్షణ కల్పించడం ఎంత ముఖ్యమో.. ఈ ఘటనలో యువతి సింగరేణిలో శాశ్వత ఉద్యోగి కాకపోయినా, అప్రెంటిస్ శిక్షణలో ఉన్న సమయంలో సంస్థ పరిధిలో పనిచేసినట్లు కుటుం బ ఫిర్యాదులో ఉంది. అందువల్ల శిక్షణార్థుల భద్రతపై యాజమాన్య బాధ్యత ఎంతవరకు ఉంది? శిక్షణ కాలంలో మహిళలకు ఎదురయ్యే వ్యక్తిగత వేధిం పులపై పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉంటుంది? అనే అంశాలు వెలుగులోకి వస్తున్నాయి.

ముందస్తు హెచ్చరికలు గుర్తించారా?. కుటుంబ సభ్యులు గతంలోనే వేధింపుల విషయాన్ని సంబంధిత వ్యక్తులకు చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయినప్పటికీ పరిస్థితి విషాదాంతానికి చేరింది. ఆరోపణలు నిజమని దర్యాప్తు తేల్చాల్సి ఉన్నప్పటికీ, ఒక యువతి పదేపదే వేధింపులకు గురవుతున్నట్లు కుటుంబం చెబుతున్న సమయంలో సంబంధిత వ్యవస్థలు స్పందించాయా? అన్నది కీలక ప్రశ్న.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనను కేవలం ఒక ఆత్మహత్య కేసుగా ముగించకుండా సింగరేణి యాజమాన్యం అప్రెంటిస్ శిక్షణలో ఉన్న మహిళల భద్రత, ఫిర్యాదుల స్వీకరణ, అంతర్గత విచారణ వ్యవస్థ, పర్యవేక్షణ విధానాలపై సమగ్ర సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఒక యువతి ప్రాణం పోయిన తర్వాత స్పందించడం కంటే.. వేధింపులు మొదలైన దశలోనే అడ్డుకునే వ్యవస్థ పనిచేస్తేనే మహిళా భద్రతకు అసలు అర్థం ఉంటుంది.

సిఎం రేవంత్ రెడ్డి ఇంట్లో..
జమ్మికుంట పూజరి కపర్తి శర్మ గణపతి ప్రత్యేక పూజలు..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ముక్కోటి దేవతల ఆలయాలకు.. దేవభూమిగా బాసిల్లుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వేద బ్రాహ్మణులు వేద శాస్త్రాలలో.. పురాణ హితిహాసాలలో ఉద్దండులు. రాష్ట్రంలో ఎక్కడ యజ్ఞా, యాగాలు, హోమాలు, వివిఐపిల ఇండ్లలో జరగాలంటే నాటి నుండి నేటి వరకు జమ్మికుంట పట్టణానికి చెందిన ఋత్వికులు (బ్రాహ్మణులు) దశ దిశల కొనియాడబడుతున్నారు. అందులో భాగంగానే సోమవారం వినాయక చవితి పర్వదిన సందర్భంగా రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ నగరంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇంటిలో వినాయక మంటపాన్ని ఇహలోక వైకుంఠంగా సప్తవర్ణాల పుష్పాలతో దేదివ్యమానంగా అలంకరించిన మంటపంలో కైలసం నుండి శివపార్వతులు ముద్దుల తనయులు శ్రీగణేషుడు, కుమరస్వామి తల్లిదండ్రులతో కలిసి భూవి నుండి దివికి ముఖ్యమంత్రి ఇంటి ఆవరణంలో అడుగుపెట్టిన ఆ మంటపంలో జమ్మికుంట పట్టణానికి చెందిన ఆస్తన వేదపండితులు బ్రహ్మశ్రీ మండలేముల కపర్తి శర్మ ముఖ్యమంత్రి దంపతులను ఆయన కూతురు, అల్లుడు, మనమడితో సహా రెండు గంటల పాటు నిర్వహించిన శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక విగ్రప్రతిష్టను అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. గత 12 సంవత్సరాల నుండి మండలేముల కపర్తి శర్మ నాటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసిఆర్) నివాసంలో జరిగే ప్రతి దైవపూజలో కపర్తి శర్మ పాల్గొని తన వేద మంత్రముల ఉచ్చరణతో భక్తులను అశేశంగా ఆకట్టుకున్నారు. నాడు కేసిఆర్ నిర్వహించిన చండీహోమంలో కపర్తి శర్మ ప్రముఖ పాత్ర పోషించాడు. ప్రతినెల ప్రఖ్యాత పుణ్యక్షేతం ఉత్తర ప్రదేశ్‌లోని కాశీ విశ్వనాథ క్షేతంలో కపర్తి శర్మ హోమంలు, అభిషేకాలు నిర్వహించడం విశేషంగా చెప్పుకోవచ్చు.

ఓ అవ్వా.. ఓ నాయనా.. ఈ సారు మాకు అద్దు..

బూతు బొమ్మలు సూపెడుతాండు.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రోడ్డుపై బైఠాయింపు..



జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యాబుద్దులు నేర్పించవల్సిన ఉపాధ్యాయుడు దుర్మార్గపు ఆలోచనలతో ఆరు, ఏడు తరగతులు చదువుతున్న బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, తన సెల్‌ఫోన్‌లోని బూతు బొమ్మలు చూపెడుతూ, తమను వేదిస్తున్నాడని, ఇన్నాళ్లు కడుపులో పెట్టుకుని కన్నీరు, మున్నీరుగా విలపించిన చిట్టి తల్లులు ఇండ్లలో అవ్వలకు, అయ్యలకు చెప్పుకుని కన్నీరును దిగమింగుకున్నారు. ఒక్కసారిగా మంగళవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఆరుబయట రోడ్డుపై బైఠాయించి.. ఓ అవ్వా.. ఓ నాయనా.. ఈ సారు మాకు అద్దు.. అంటూ నినాదాలు చేస్తూ రోడ్డు ఎక్కడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. జమ్మికుంట పట్టణంలోని బాలుర పాఠశాలలో పనిచేస్తున్న రాం రాజయ్య అనే ఉపాధ్యాయుడు విద్యార్థినీ, విద్యార్థులను కొట్టడమే కాకుండా బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు అంటూ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన సంఘటన ఉపాధ్యాయ లోకాన్ని రోడ్డున పడేసింది. రాం రాజయ్య అనే ఉపాధ్యాయుడు తమకు సరిగ్గా చదువు చెప్పకుండా తన సెల్‌ఫోన్‌లో ఉన్నటువంటి అసభ్యకర బూతు చిత్రాలను చూపెడుతూ తమను చాలాకాలంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విషయాన్ని తమ తల్లిదండ్రులకు తెలియజేయడంతో మంగళవారం పాఠశాలకు వచ్చి ప్రధానోపాధ్యాయుడు బాదం సురేష్ కుమార్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు సేకరించిన ప్రదానోపాధ్యాయులు సురేష్ విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు చెప్పిన సంఘటనలో అతని ప్రవర్తన చిన్నారులను ఇబ్బంది పెట్టిందని, తమకు దొరికిన ఆధారాలతో జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని ప్రధానోపాధ్యాయులు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈ సారు పాఠశాలలో ఉంటే మేము చదివి మానేస్తామని, బడికి రామని మొరపెట్టుకున్నారు. విద్యార్థుల బైఠాయింపు విషయం తెలుసుకున్న జమ్మికుంట పోలీసులు సంఘటన స్థలానాకి చేరుకుని పూర్తి వివరాలు సేకరించారు. ఈ సంఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఈ సంఘటన జమ్మికుంట మండలంలో తీవ్ర చర్చానీయంశంగా మారింది.

తనుగులలో.. మర్డర్ చేసి.. భూమిలో పూడ్చిపెట్టి.. రంగంలోకి దిగిన ఎసిపి మాధవి

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: వ్యక్తిని హత్యచేసి.. ఎవరికి తెలియకుండా గ్రామం నుండి మరో కాలనీకి పోయే రహదారిలో భూమిలో పూడ్చిపెట్టిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మంగళవారం సాయంత్రం సమాచారం తెలుసుకున్న హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వాసంశెట్టి మాధవి, పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎస్ రామకృష్ణగౌడ్ తనుగుల గ్రామానికి వెళ్లి పూర్తి వివరాలు ఆరా తీస్తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారంగా రాచపల్లి గ్రామానికి చెందిన ఒజ్జపల్లి రాజబాబు (35)ను గుర్తుతెలియని వ్యక్తులు హత్యచేసి రెండు, మూడు రోజుల క్రితం తనుగుల గ్రామం నుండి పరిమళ సోసైటీ కాలనీకి వెళ్లే పంట పొలాల దారిలో భూమిలో మృతదేహాన్ని పూడ్చివేసినట్లు గ్రామస్తులు రకరకాలుగా చెప్పుకుంటున్నారు. మృతుడు రాజబాబును భూతగాదాల విషయంలో కుటుంబీకులు హతమార్చారా..? లేక ఆయన దురుసు ప్రవర్తన వల్ల బయటి వ్యక్తులు ఆయన కక్ష పెంచుకున్న వారు మరెవరన్న.. హతమార్చి ఉంటారా..? అన్న కోణంలో ఎసిపి మాధవి, సిఐ రామకృష్ణగౌడ్‌లు ఆ కోణంలో విచారణ చేస్తున్నారు. ఇంతకి చనిపోయింది రాజబాబేనా..? లేక మరెవరైన అయి ఉంటారా..? ఆ కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. బుధవారం పూడ్చి పెట్టిన భూమి నుండి మృతదేహాన్ని బయటకు తీస్తే కానీ అనేక విషయాలు బయట పడనున్నాయని పోలీసులు పేర్కింటున్నారు. ఈ సంఘటన తనుగుల గ్రామంతో పరిసర గ్రామాలలో తీవ్ర భయందోళనలు రేకెత్తిస్తున్నాయి.

వృద్ధురాలు ఆత్మహత్య.

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలము మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పస్తము రాజమ్మ (80) అనే వృద్ధురాలు మంగళవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడిందని కుటుంబ సభ్యులు తెలిపారు.కుటుంబ సభ్యులు,పోలీసు ల కథనం ప్రకారం గత కొంత కాలంగా మా తల్లి రాజమ్మ ఒంటరిగా నివసిస్తూ ,మద్యానికి బానిసై మతిస్థిమితం లేకుండా తిరుగుతూ అందులో భాగంగ అన్న కుమారుడైన వెంకట్ తో గొడవపడి మనస్థాపం చెంది,జీవితం విరక్తిచెంది ఉరేసుకొని మృతిచెందినట్లు మృతురాలి కుమారుడు ఎల్లయ్య తెలిపారు. ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి.....

వీణవంక, ప్రభాత వార్త: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, పెన్షనర్ల, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర డి టి ఎఫ్ ఉపాధ్యక్షుడు వైద్యుల రాజిరెడ్డి అన్నారు.మంగళ వారం డి టి ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమములో భాగంగా వీణవంక మండల కేంద్రములో ఉపాధ్యాయుల కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా వెంటనే ఉద్యోగ, పెన్షనర్ల, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశాడు.ప్రభుత్వం ఇదిగో,అదిగో అంటూ దాటవేసే ధోరణిలో ఉందని డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏభూసి శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిలర్ సదానందం ,జిల్లా కౌన్సిలర్ మ్యాకమల్ల శ్రీనివాస్,జిల్లా బాధ్యుడు సంపత్ రెడ్డి,మండల బాధ్యులు కనకం శ్రీనివాస్, వెంకట నర్సింహారెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాహకులు సూచనలు పాటించాలి

వీణవంక, ప్రభాత వార్త,: మండలములోని గణేశుని మండపాల నిర్వాహకులు తగు. సూచనలు పాటించాల నీ జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్, ఎస్సై ఆవుల తిరుపతిలు తెలిపారు.మంగళ వారం మండల ములోని వీణవంక,కోర్కల్,చల్లూరు,రెడ్డిపల్లి గ్రామాల్లోని గణేశుల మండపాలను రూరల్ సీఐ, ఎస్సై లు సందర్శించి,మండపాలను తనికి చేసి నవరాత్రులవరకు నిర్వహణ తీరుపై నిర్వాహకులకు తగు సూచనలు పాటించాలనీ వివరించారు.

స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



కమలాపూర్: ప్రభాత వార్త. కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన గాజుల మమత భర్త సతీష్ ఇటీవల అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న మమత చిన్ననాటి పదవ తరగతి తోటి మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. సోమవారం మమత ఇంటికి వెళ్లి ఆమె భర్త సతీష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మమతను ఓదార్చి, వారి ఆర్థిక ఇబ్బందులను గుర్తించి తలా కొంత వేసుకుని రూ. 31,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సహాయం అందించిన వారిలోరాజేష్,రాజు, రజనీకాంత్, సురేష్, మల్లికా ర్జున్, రఘుపతి, కిరణ్, రాజు, క్రాంతి,వెంకటేష్,వెంకటేష్, సాంబయ్య, శ్రీకాంత్, రఘు, తిరుపతి రాజు, రాజ్ కుమార్, సురేష్, రవి, పృథ్వీరాజ్, రాజు, సుమంత్, మహేష్, భద్రయ్య, కళ్యాణి, రాధిక, సృజన, లలిత, స్వప్న, మోనిక, రజిని, వెన్నెల, లావణ్య, స్వర్ణలత, గీత, రవళి ఉన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన

జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల సీనియర్ రిపోర్టర్ జక్కుల రవీందర్ సోదరుడు ఇటీవల మర ణించగా, విషయం తెలుసుకున్న జగిత్యా ల శాసనస భ్యులు డా. సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నమస్తే తెలంగాణ జగిత్యాల ఆర్.సీ. రిపోర్టర్ మధు గారి తల్లి మరణించడంతో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. వెంట నాయకులు దయల శంకర్ ,మాజీ కౌన్సిలర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసరి అనిల్,కత్రోజ్ గిరి,రంగు రాజయ్య,రవి, తదితరులు ఉన్నారు.

నేరాలు-దారుణాలు

యువకుడి ఆత్మహత్య



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన గంగాధర నాగ రాజు (33) ఇంట్లోనే వాసానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆర్నకొండ గ్రామానికి చెందిన గంగాధర గంగ య్య కు ఇద్దరు కుమారులు, పెద్ద కుమారుడు నాగరాజు గత కొంతకా లంగా మద్యానికి బానిసై మనోవేదనకు గురై ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. నాగరాజు తండ్రి గంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్న ఎస్సై తెలుగు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి..

ఇద్దరికీ తీవ్ర గాయాలు



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణానికి చెందిన బైరరాజు కుమార్(32) తన మోటార్ సైకిల్ పై బైరా నికిత, పిట్టల ఉషశ్రీ లను తీసుకొని నగునూరులోని ప్రతిమ ఆస్పత్రికి వెళుతుండగా రుక్మాపూర్ ప్రాంతంలో మంగళవారం ఉదయం 7.30 గంటల సమయంలో అశోక్ లేలాండ్ పెద్ద ట్రాలీ వాహనం డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ బైక్ ను ఢీకొట్టడంతో రాజ్ కుమార్ కు చాతిలో తీవ్ర గాయాలు కాగా, నికిత, ఉషశ్రీలకు కూడా తీవ్ర గాయాలు అయ్యాయి. వెనకనే వస్తున్న ఖర్చు తిరుపతి ప్రమాదాన్ని చూసి వెంటనే ఆటోలో రాజ్ కుమార్, నికిత, ఉషశ్రీలను నగునూరులోని ప్రతిమ ఆస్పత్రిలో చేర్పించారని పోలీసులు తెలిపారు. చికిత్స పొందుతున్న రాజ్ కుమార్ మధ్యాహ్నం 12 గంటల ప్రాంతం ప్రతిమ ఆసుపత్రిలో మృతి చెందాడు. నికిత, ఉషశ్రీలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. కాగా ఢీ కొట్టిన ట్రాలీ పెద్ద ఆటో డ్రైవర్ జనగామ జిల్లా పాలకుర్తి మండలం మేకల తాండ కు చెందిన బానోతు హరిసింగ్ గా గుర్తించినట్లు మృతుడు రాజకుమార్ భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు తెలిపారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి..



ఇల్లందుకుంట, ప్రభాతవార్త: ఇల్లందు కుంట మండలం పాతర్లపల్లి గ్రామానికి చెందిన బైరెడ్డి రమణారెడ్డి (68) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతుడు ఇదే గ్రామంలో 2014 నుండి 2019 వరకు సర్పంచ్ గా పని చేసి గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. అతని మృతి పట్ల మండలంలోని ప్రముఖులు పలువురు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబా నికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT

JUDGE AT: JAGTIALA.S. No. 11 of 2026Between:Kyatham Mallesham...Appellant/PlaintiffAND1. Bharathapu Gangadhar2. Kola Deepak... Respondents/DefendantsTo1. Bharathapu Gangadhar S/o Hanmandlu age: 47 years occ: H. No. 7-3-32 Pochammawada of Jagtial town and district.2. Kola Deepak S/o Gangaram age: 50 years occ: Auto Riskhaw Driver R/o H. no. 11-47/1 Chelgal village of Jagtial Mandal and district.Whereas the above named appellant/plaintiff has filed appeal suit against you the respondents/defendants No. 1 & 2 and inspite of sending notices you are evading to take the same. The case is posted to 17-09-2026 at 10:30 a.m. for your appearance and counter & defense if any before the Hon'ble Couri failing which the matter will be decided in your absence.(By Order of the Court)V. Venu Gopal Advocate for appellant/plaintiff Jagtial.

తెలుగు భాష, సృజనాత్మకత, ప్రతిభల సమ్మేళనం

బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా మేళా

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : కోరుట్లలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా మేళాను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు తెలుగు భాష, సాహిత్యంపై తమకున్న ఆసక్తిని చాటడంతో పాటు, తమ సృజనాత్మకత, ప్రతిభను అద్భుతంగా ఆవిష్కరించారు. పాఠశాలలోని సుమారు 160 మంది విద్యార్థినులు వివిధ కార్యక్రమాలు, ప్రదర్శనల్లో పాల్గొన్నారు.ఈ తెలుగు భాషా మేళాను పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్ ప్రారంభించగా, తెలంగాణ మోడల్ స్కూల్, కోరుట్ల ప్రిన్సిపాల్ బి. మోహన్, మండల విద్యాధికారి కోరుట్ల గంగుల నరేశంలు విద్యార్థినులు రూపొందించిన వివిధ ప్రదర్శనలను పరిశీలించారు. విద్యార్థినుల్లో తెలుగు భాషపై ఆసక్తిని పెంపొందించడం, భాషా సాహిత్యాల పట్ల అభిరుచిని పెంచడం, మాతృభాష ప్రాముఖ్యతను తెలియజేయడం, వారి సృజనాత్మక, వ్యక్తీకరణ సామర్థ్యాలను వెలికితీయడం తెలుగు భాషా మేళా ప్రధాన ఉద్దేశంగా



నిలిచిందన్నారు. విద్యార్థినులు తమ ప్రతిభకు సృజనాత్మక రూపమిస్తూ తెలుగు అక్షరాలు, పదాలు, భాషా అంశాలు, వాక్య నిర్మాణానికి సంబంధించిన కార్యకలాపాలు, రంగురంగుల చార్టులు, చిత్తరూప ప్రదర్శనలు, వివిధ విద్యా నమూనాలు, చేతితో రూపొందించిన సృజనాత్మక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. విద్యార్థినుల స్వయంకృషితో రూపొందించిన ఈ ఆకర్షణీయమైన ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం సృజనాత్మక ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా ఉపాధ్యాయులు అందె రాజేందర్, సి. పుష్పలత, ఎం. సుజాత, ఎస్. లక్ష్మి పాల్గొన్నారు.



విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరుతూ మంగళవారం భారతీయ జనతా పార్టీ కోరుట్ల మండల శాఖ, బిజెపి మండల అధ్యక్షుడు పంచిరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన కానీ మన తెలంగాణలో మాత్రం నైజాం లో నిజాం నిరంకుశ రజాకారుల రాక్షస పరిపాలనలో కొనసాగుతున్న తెలంగాణ రాష్ట్రాన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారా సెప్టెంబర్ 17, 1948 లో నిజం నిరంకుశ పాలనకి చరమగీతం పాడి భారత దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని విలీనం చేయడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా తెలంగాణ పేరుతో అధికారంలోకి వచ్చి సెప్టెంబర్ 17 ని అధికారికంగా చేపడుతామని మాట ఇచ్చి మోసగించిందణి, ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా ఈ విధంగానే చేస్తుందన్నారు. ప్రభుత్వం సెప్టెంబర్ 17 ని అధికారిక జీవో ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని కోరుతూ మండల ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ తుకారాం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు విట్టల్ రాజేందర్ రెడ్డి, గోపు ప్రశాంత్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఏలేటి రాజు బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజు, బిజెపి సీనియర్ నాయకులు లింగారెడ్డి, అవునూరి రాజు, భూమానందం,శేఖర్, పుండ్ర విజయ్, మహేష్ బండ వంశీ పాల్గొన్నారు

కనుల పండుగగా వినాయక చవితి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణం, మండలం తో పాటు కోరుట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలోని కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండలాల్లో కనుల పండగ వినాయక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కోరుట్ల పట్టణంలో వినాయక చవితి సందర్భంగా వేలాది సంఖ్యలో వినాయకులను నెలకొల్పగా చవితి వేడుకలను అట్టహాసంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలుకుల యువజన సంఘాల ఆధ్వర్యంలో వినాయక మండపాల్లో గణనాథులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా మండపాల్లో శోభాయమానంగా వినాయక మండపాలను తయారు చేయగా చూపర్లను ఆకట్టుకున్నాయి. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, ఇంచార్జ్ కమిషనర్ అరుణ్ కుమారులు వినాయకుని నెలకొల్పి ప్రత్యేక పూజలు చేపట్టగా, స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేశారు. స్థానిక సంకల్ప విగ్నేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు ఈ కార్యక్రమాల్లో పలు కుల యువజన సంఘాల తో పాటు పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు



ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేపట్టాలి

మానకొండూర్, ప్రభాతవార్త : ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేపట్టాలని జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ కు కరీంనగర్ లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం మంగళవారం అందజేశారు. రాష్ట్రంలోని ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్య రెగ్యులరైజేషన్ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వినతి పత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు మాట్లాడుతూ కోవిడ్19 వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సేవలందించామని తెలిపారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల రెగ్యులరైజేషన్ సమస్య పరిష్కారం కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, డాక్టర్ పుల్లారావు, డాక్టర్ హరిష్, డాక్టర్ విశ్వేశ్వర్,డాక్టర్ శ్రావిక తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి అడవి నరికివేత..

మల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు!

మల్లాపూర్ ప్రభాతవార్త మల్లాపూర్ మండలంలో అటవీ సంపద అధికార పార్టీ నాయకులు అండతో కొల్లగొట్టుకుపోతోంది. వివరాలలోకి వెళ్తే... మండల పరిధిలోని ఓబులాపూర్ ,తాండ గ్రామస్తుల భూములకు ఆనుకుని ఉన్న అటవీ (ఫారెస్ట్) ప్రాంతంలో అర్ధరాత్రి వేళల్లో చెట్లను విచ్చలవిడిగా నరికివేస్తున్న ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. గత 50 సంవత్సరాలుగా గ్రామస్తులు కాపాడుకుంటున్న ఈ అటవీ భూమిపై కొందరు కబ్జాదారులు కన్నేశారని, ఈ దారుణానికి అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకుడు నల్లలాలా రాజన్న అండదండలు ఉన్నాయనే బలమైన ఆరోపణలు వస్తున్నాయి..!కోర్టులో కేసు ఉన్నా ఆగని దౌర్జన్యం:స్థానికుల వివరాల ప్రకారం.. గత ఏడాది ఇదే ప్రాంతంలోని అటవీ భూమికి సంబంధించిన చెట్లను నరికివేయడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ విషయంపై కోర్టులో కేసు కూడా నడుస్తోంది. అయితే, కేసు కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ.. అధికార పార్టీ నాయకుడి అండ చూసుకుని కబ్జాదారులు మళ్లీ రెచ్చిపోయారు. తమ రెండు గ్రామాల పరిధిలోని అడవి భూమిని, చెట్లను కాపాడాలని.. అక్రమంగా చెట్లను నరికివేస్తున్న వారిపై, వారికి సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మల్లాపూర్ ఎస్ఐ కి గ్రామస్తులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

విశ్వేశ్వరయ్య మార్గంలో మనము నడవాలి

రామగిరి ప్రభాతవార్త ప్రముఖ సివిల్ ఇంజనీర్, భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా జిఎం కార్యాలయం నందు మంగళవారం ఇంజనీర్స్ డే నిర్వహించడం జరిగింది. రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) హైద్రాబాద్ రీజియన్ కోమల్ చౌదరి, ముఖ్య అతిథులుగా హాజరై సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు.అనంతరం ఏరియాలో సీనియర్ ఇంజనీర్లు అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, ఓ.సి 1 ఉపరితల గని నుండి పర్యావరణాధికారి కిషన్, బేస్ వర్క్ షాప్ విభాగాధిపతి జీ.వి సత్యనారాయణ, తోపాటు డిడిఎంఎస్ కోమల్ చౌదరి లను శాలువాతో సత్కరించి సన్మానించారు. విశ్వేశ్వరయ్య, గ్రామాలలో అనేక ఆవిష్కరణలు జరుగుతున్నాయి, వారంతా ఇంజినీర్లే, మనం కూడ జాతి అభివృద్ధి కి మన వంతు పాత్ర నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డోటుజిఎం యం.రామ్మోహన్, ఏరియా ఇంజనీర్లు ఉదయ్ భాస్కర్, దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్, ఐ ఈ డిజియం బి.టి. మురళీ కృష్ణ, సివిల్ డీజీఎం ఎస్.రవికుమార్, పర్చేస్ అధికారి రాజా రవి చరణ్, ప్రాజెక్ట్ ఇంజినీర్ ప్రకాష్, మేనేజర్లు పాపయ్య, భరత్ కుమార్, ఇతర గనుల, విభాగాల విభాగాదిపతులు, అధికారులు పాల్గొన్నారు





ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త : లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, లయన్స్ క్లబ్ ఆఫ్ కోటి నవదుర్గ సంయుక్త ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీర్ల సేవలను, సమాజ అభివృద్ధిలో వారు అందిస్తున్న విశిష్ట సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు లయన్ గుంటుక మహేష్, కార్యదర్శి లయన్ బెజ్జంకి శ్రీనివాస్ రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ కోటి నవదుర్గ అధ్యక్షురాలు లయన్ గుంటుక వందన, కోశాధికారి లయన్ తిరుమల శ్రీవాణి, పిఆర్సి పోతని ప్రవీణ్ కుమార్, జెడ్సి కుందారపు మహేందర్ ప్రేమలత, గుంటుక సురేష్ బాబు, ఉషాకిరణ్, పడాల నారాయణ గౌడ్, అలిశెట్టి భూమ్ రెడ్డి, కె. అనంత కృష్ణ, గంగారెడ్డి, గోనె రమేష్, రాజశేఖర్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

మేడిపల్లి, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ విమోచన దినం ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండల నాయకులు మేడిపల్లి ఆర్ ఐ మంగ్యా నాయక్ కి సోమవారం



వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన కోసం ఎంతోమంది వీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి పోరాటం త్యాగాల ఫలితంగానే తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిందని అన్నారు.సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరువలేని చారిత్రాత్మక రోజు, అలాంటి రోజును ప్రభుత్వం అధికారికంగా గుర్తించి మండల కేంద్రంలో జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మేదరి శ్యామ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రాచర్ల హనుమండ్లు, బీజేవైఎం మండల అధ్యక్షులు దాసరి రఘు, మాజీ ఎంపీటీసీ మ్యాకల రాజు, సీనియర్ నాయకులు మామిడి ధర్మారెడ్డి, చందా రమేష్, అదే రమేష్, రాజిరెడ్డి, బోయిని రఘు, మండల ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

భీమారం, ప్రభాతవార్త: భీమారం మండల కేంద్రం లోని మాల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నాయకులు, ప్రతినిధుల సమక్షంలో జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షుడిగా బక్కురి నరేష్, ఉపాధ్యక్షుడిగా జూపాక నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా దాసరి రెడ్డి, అరె దాదాలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజ హక్కుల సాధనకు, మాలల ఐక్యతకు నిరంతరం కృషి చేస్తామని, సంఘం అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.



ఖాకీల కళ్లెదుటే దాడులకు తెగబడతారా....?

ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపే

సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో తెలంగాణలో శాంతిభద్రతల పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతోందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్ వద్దే దాడికి ప్రయత్నించే పరిస్థితి రావడం రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పనితీరుపై అనేక అనుమానాలు కలిగిస్తోందన్నారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజున అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేపట్టిన నిరసనకు సంబంధించిన ఘటనలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ మహేందర్ రెడ్డి, పీఆర్వో మహేష్‌లపై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు నమోదు చేసింది. దీని విచారణ పేరుతో వినాయక చవితి పండుగ రోజున వారిని సైదాబాద్ పోలీస్ స్టేషన్‌కు



పిలిపించడం రాజకీయ కక్షసాధింపులో భాగమేనని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ఇక పోలీస్ స్టేషన్‌కు వచ్చిన సమయంలో సుమారు 15 మంది మాస్కులు ధరించిన వ్యక్తులు మహేందర్ రెడ్డి, మహేష్‌లపై దాడికి ప్రయత్నించడం అత్యంత తీవ్రమైన విషయమన్నారు. పోలీసుల సమక్షంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడం మరింత ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఆ హక్కును అణచివేయడం ఏమాత్రం సరికాదన్నారు. హోంమంత్రి శాఖను కూడా స్వయంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఘటనపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసుల సమక్షంలో జరిగిన ఈ ఘటనను తేలికగా తీసుకోకుండా, మాస్కులు ధరించి వచ్చిన వ్యక్తులను గుర్తించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీస్ స్టేషన్‌లోనే కొందరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే పరిస్థితి వస్తే, ఇక రాష్ట్రంలో సామాన్యుడికి భద్రత ఎక్కడ ఉంటుం దని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వం కక్షసాధింపులను పక్కనపెట్టి ప్రజల భద్రతపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హితవు పలికారు.

అటవీ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

అక్రమ కలప రవాణా, అటవీ నేరాల నివారణకు ప్రత్యేక నిఘా

అటవీ-రెవెన్యూ భూ రికార్డుల వ్యత్యాసాలను రీసర్వేలో పరిష్కరించాలి.. రిజర్వ్‌డ్ ఫారెస్ట్ భూముల్లో అనధికార పట్టాలపై సమగ్ర పరిశీల అటవీ సంరక్షణలో రెవెన్యూ శాఖ సహకారం అందించాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జిల్లాలో అటవీ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీలో నిర్వహించిన జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో అటవీ విస్తీర్ణం, అటవీ భూముల ఆక్రమణలు, అటవీ-రెవెన్యూ భూ రికార్డుల వ్యత్యాసాలు, అనధికార పట్టాలు, అటవీ నేరాల నివారణ, ఎస్ఆర్ఎల్ఐపీ ప్రాజెక్టుకు సంబంధించిన భూ వివాదాలపై సమీక్షించారు. జిల్లాలో 53,734.78 హెక్టార్ల అటవీ విస్తీర్ణంజిల్లాలో మొత్తం 53,734.78 హెక్టార్ల అటవీ విస్తీర్ణం, అంటే 1,32,778.66 ఎకరాలు ఫారెస్ట్ రికార్డుల్లో నమోదై ఉన్నట్లు అధికారులు వివరించారు. మొత్తం అటవీ ప్రాంతం 5 రేంజ్‌లు, 22 సెక్షన్లు, 67 బీట్లు, 253 కంపార్ట్‌మెంట్ల పరిధిలో ఉంది. ఫారెస్ట్-రెవెన్యూ రికార్డుల రీకన్సిలియేషన్‌ఫారెస్ట్ రికార్డులు, రెవెన్యూ రికార్డుల్లోని 22ఏ1 పహాణి వివరాలను సరిపోల్చి రీకన్సిలియేషన్ చేయాలని కలెక్టర్



ఆదేశించారు. ఫారెస్ట్ రికార్డుల ప్రకారం 1,32,778.66 ఎకరాలు ఉండగా, 22ఏ1 పహాణి రికార్డుల్లో 57,842.25 ఎకరాలు, మరో విభాగంలో 75,198.14 ఎకరాలు నమోదై ఉన్నట్లు అధికారులు వివరించారు.రికార్డుల మధ్య ఉన్న వ్యత్యాసాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి స్పష్టత తీసుకురావాలని, సుమారు 26 వేల ఎకరాల వ్యత్యాసానికి సంబంధించిన భూ వివాదాలను రీసర్వే కార్యక్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ పట్టాలకు సంబంధించిన ఫారెస్ట్, రెవెన్యూ రికార్డులను పూర్తిగా పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు.ఏదైనా పట్టా మంజూరు చేసిన అనంతరం దానిని రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే, పట్టా మంజూరు సమయంలో అనుసరించిన అదే విధానాన్ని అనుసరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత రికార్డులను పరిశీలించి, నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేసిన అనంతరమే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అటవీ రెవెన్యూ శాఖల పరస్పర సహకారం అందించాలి అటవీ సంరక్షణలో రెవెన్యూ శాఖ అధికారులు అటవీ శాఖకు అవసరమైన సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అక్రమ కలప రవాణాపై నిరంతర నిఘాజిల్లాలో గుర్తించిన అక్రమ కలప రవాణా మార్గాలు, గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ నేరాలను అరికట్టేందుకు అటవీ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్, ఆర్డీవోలు, జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్, అటవీ శాఖ అధికారులు, తహసీల్దార్లు, ఏ.డి,ఎస్.ఎల్.ఆర్. కిషన్ ప్రసాద్, సంబంధిత రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి గిరి ప్రదక్షిణ మహోత్సవం...

స్వాతి నక్షత్ర వేడుకల్లో శిఖరాగ్రానికి చేరుకున్న ఆధ్యాత్మిక శోభ..

బీర్పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించిన 2వ ఖిగిరి ప్రదక్షిణఖి కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ విజయవంతంగా ముగిసింది. బీర్పూర్ గుట్టల పైన, చుట్టూ అలుముకున్న పచ్చని ప్రకృతి రమణీయత నడుమ ప్రశాంతమైన వాతావరణంలో ఈ పవిత్ర గిరి ప్రదక్షిణ కొనసాగింది. ఉదయం 8:00 గంటలకు ఆలయ రథశాల నుండి శోభాయమానంగా ప్రారంభమైన ఈ ప్రదక్షిణలో భక్తులు గోవింద నామస్మరణలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ చిర్నేని శ్రీనివాస్, పాలకమండలి సభ్యులతో పాటు గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్, మాజీ సర్పంచ్ శిల్ప రమేష్, వివిధ వార్డుల సభ్యులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా నాయకులు, ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ.. స్వామివారి జన్మ నక్షత్రం నాడు ఇలా ప్రకృతి ఒడిలో గిరి ప్రదక్షిణ నిర్వహించడం విశేషమని, భక్తులందరి సహకారంతో ఈ వేడుక మహోత్సవంగా ముగిసిందని ఆనందం వ్యక్తం చేశారు.



చింతకుంట కెనాల్‌లో నీరు విడుదల చేయాలి

నిమజ్జన ఏర్పాట్లకు ఇబ్బందులు లేకుండా చూడాలి:మాజీ మంత్రి, ఎమ్మెల్యే, గంగుల కమలాకర్

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త : వినాయక నిమజ్జనానికి చింతకుంట కెనాల్‌లో నీటిని విడుదల చేయాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి చింతకుంట కెనాల్ వద్ద నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించారు. ఎస్సా రెస్పీ నుంచి నీటి విడుదల లేకపోవడంతో నిమజ్జనానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు.దాదాపు 700 నుండి 800 విగ్రహాలు ఇక్కడ నిమజ్జనం చేసే అవకాశం ఉందన్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా కరీంనగర్‌లో వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. చింతకుంట, కొత్తపల్లి, మానకొండూరు నిమజ్జన పాయింట్లను ఏర్పాటు చేయాలని కోరారు. రెండు,మూడు రోజుల్లో నీటిని విడుదల చేస్తే ఏర్పాట్లు పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి కార్పొరేటర్ గడ్డి ప్రదీప్, పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, డివిజన్ వాసులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.





రహదారి దుస్థితిపై గ్రామస్తుల ఆవేదన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ ధర్మారం నుండి లక్ష్మీపూర్ వెళ్లే ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతిని ప్రయాణి కులు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధర్మారం సర్పంచ్ పరమాల సుమలత మల్లేష్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టి రాకపోకల సౌకర్యాన్ని మెరుగుపరచాలని వారు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రహదారి మరమ్మతు పనులు త్వరలోనే పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ డికొండ ప్రేమనాథ్, మాజీ సర్పంచ్ యాగండ్ల మల్లేష్, వార్డు సభ్యులు కోరేపు రాజ్ కుమార్, ధనేశ్వరరావు,నాయకులు గిద్దె శంకర్, గోస్కుల మహేష్, రాజయ్య, కొమురేల్లి,రాకేష్,రాజన్న, మహేష్, సతీష్, మల్లేష్,తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అంజన్న క్షేత్రానికి రెండవ ఘాట్ రోడ్డు కు ప్రతిపాదనలు

క్షేత్రస్థాయిలో పరిశీలించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల ,ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణానికి మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంబంధిత ఆర్ అండ్ బి ఉన్నతాధికారులతో కలిసి పరిశీలన జరిపారు, కొండగట్టు ఆలయానికి పెరుగుతున్న భక్తులు, అభివృద్ధి లో భాగంగా అదనపు ఘాట్ రోడ్ అవసరమని గుర్తించి ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి ఎమ్మెల్యే సత్యం తీసుకెళ్లడంతో ఘాట్ రోడ్ ఏర్పాటుకు వారు సుముఖత వ్యక్తం చేయడం వల్ల, ఘాట్ రోడ్ నిర్మాణానికి అనువుగా ఉన్న ప్రదేశాలను ఈ సందర్భంగా అధికారులతో చర్చించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు,కాగా, దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతి కలిగించిన ఇప్పుడున్న ఘాట్ రోడ్ పై 2018 లో జరిగిన బస్సు ప్రమాదంలో 65 మంది మృతి పాలు కావడం తో, అంజన్న దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా రెండవ ఘాట్ రోడ్డు ఏర్పాటు అనివార్యం కావడం వల్ల ఈ ప్రతిపాదన పై అధికారులు ఇదివరకే ప్రణాళికలను సిద్ధం చేయగా అవి గత ప్రభుత్వంలో మోక్ష లభించలేదు, దీంతో ఎమ్మెల్యే సత్యం ప్రత్యేక దృష్టి సారించి అదనపు ఘాట్ రోడ్డు ఏర్పాటు పై ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఘాట్ రోడ్ నిర్మాణానికి అడుగులు వేస్తున్నారు, ఈ క్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, ఆలయ అధికారుల సమన్వయంతో భక్తులకు, వాస్తు రీత్యా తగిన మార్గంలోనే ఘాట్ రోడ్డు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు, త్వరలోనే ప్రభుత్వం కొండగట్టు కు మాస్టర్ ప్లాన్ అనుమతి లభించనుందని, భక్తులకు సౌకర్యాలు మెరుగుపరిచి ఆలయాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే సత్యం అన్నారు, ఆయనతోపాటు మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

తల్లి తమ్ముణ్ణి కోల్పోయిన చిన్నారికి 10 వేల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే సత్యం

మల్యాల, ప్రభాతవార్త;

మల్యాల పట్టణానికి చెందిన గుండెటీ కవిత ఆర్థిక బాధలు భరించలేక తన కొడుకు శశాంక్ తో పాటు ఇటీవల బావిలో దూకి ఆత్మ హత్య చేసుకున్న ఘటనతో ఒంటరి అయిన బాలుడు కుటుంబం లో విషాదం నెలకొనగా, ఈ మేరకు మంగళ వారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతురాలు కవిత పెద్ద కొడుకు నిక్షేష్ కు రూ,10 వేల ఆర్థిక సహాయం అందజేసి,తాము అండగా ఉంటామని భరోసా నిచ్చారు, ఆత్మహత్యకు దారి తీసిన ఫైనాన్స్ సంస్థ లపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా స్థానిక సీఐ కి ఎమ్మెల్యే ఆదేశించారు,కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, గుడి పేట సర్పంచ్ పెద్దిరెడ్డి శ్వేత అంజిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి నక్క అనిల్, నూక పల్లి సింగిల్ విండో చైర్మన్ నేరెళ్ల సతీష్ రెడ్డి,నాయకులు శనిగరపు తిరుపతి, సంత ప్రకాష్ రెడ్డి, కోరేపు వెంకటేష్, సంజీవ్, బాబు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు,

కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి రూ.78 కోట్లు మంజూరు చేయాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి జువ్వాడి నర్సింగ్ రావు వినతి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

కోరుట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు రూ.78 కోట్ల నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు కోరారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కోరుట్ల నియోజకవర్గంలోని రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు అవసరమని నర్సింగ్ రావు మంత్రికి వివరించారు. కల్లూర్ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం, సిరిపూర్-చిట్టాపూర్ రోడ్డును రెండు వరుసల రహదారిగా విస్తరించడం, నేషనల్ హైవే-యూసఫ్‌నగర్ రోడ్డును రెండు వరుసలుగా అభివృద్ధి చేయడం, మొగిలిపేటలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే వర్షకొండ-గోధూర్ రహదారి రెన్యువల్, మెట్‌పల్లి-దామ్‌రాజ్‌పల్లి-ఖానాపూర్ రహదారి రెన్యువల్, రంగారావుపేట-కసీఆర్ తండా సమీపంలో స్లాబ్ కల్వర్టు నిర్మాణం, వెల్లుల గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే స్పందించిన మంత్రిజువ్వాడి నర్సింగ్ రావు విజ్ఞప్తిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ లేఖ పంపించారు. దీంతో నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు మౌలిక వసతుల పనులకు నిధులు సమకూరే అవకాశం ఏర్పడిందని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నాయి.



తెలంగాణ విమోచన దినోత్సవ అధికారికంగా నిర్వహించాలి

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త: సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి అన్నారు.ఈసందర్భంగా బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందచేశారు.అనంతరం బిజెపి మండల అధ్యక్షులు రాజుపాల్ రెడ్డి మాట్లాడుతూ..1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరువలేని మహోన్నతమైన రోజు అని,నిజాం నిరంకుశ పాలన,రజాకార్ల దురాగతాలు, జమీందారి జాగిర్దారి దోపిడీ నుండి హైదరాబాద్ సంస్థానం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క సైనిక చర్య ద్వారా విముక్తి పొందిందని పేర్కొన్నారు. భారత యూనియన్ లో విలీనమైన చారిత్రక సందర్భానికి ప్రతిక తెలంగాణ విమోచనం కోసం రైతులు,మహిళలు యువకులు సామాన్య ప్రజలు పోరాడి ప్రాణ త్యాగాలు చేశారని, అటువంటి తెలంగాణ చరిత్రను పరిరక్షించడం అమరవీరుల త్యాగాన్ని గౌరవించడం,జాతీయ సమైక్యతను బలోపేతం చేయడం,తెలంగాణ చరిత్రను పాఠశాల, కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లు మారు జనార్దన్ రెడ్డి,మేడిచెలిమెల రవి, జంగిటిశ్రీధర్,మండల ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి,ఏపూరి రాజు గౌడ్,బీజేపీఎం మండల అధ్యక్షులు చిలువేరి మల్లేష్ యాదవ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కాటిపల్లి సురేష్ రెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రవీందర్,నాయకులు బత్తుల సంజీవ్,కుంట సాయిరెడ్డి,ఏలేటి శ్రీనివాస్,ఏశాల ప్రశాంత్,పిప్పర గోపాల్, శ్రీకాంత్,నరసయ్య,సాగర్ తదితరులు పాల్గొన్నారు.





అసత్య పోస్టులపై చర్యలు తీసుకోవాలి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

కాంగ్రెస్ అగ్రనేతలు ప్రియాంక గాంధీ వాద్రా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీపై అసత్య, అభ్యంతరకర పోస్టులు చేస్తున్న ఫేస్‌బుక్ ఖాతాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మెట్‌పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైసోద్దీన్ కోరారు. ఈ మేరకు మంగళవారం మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. సంబంధిత పోస్టులు, ఎలక్ట్రానిక్ ఆధారాలను పరిశీలించి, ఖాతా నిర్వహిస్తున్న వారిని గుర్తించి విచారణ చేపట్టాలని కోరారు. అసత్య సమాచారంతో ప్రజల్లో అపోహలు, గందరగోళం సృష్టించకుండా సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, అందే మారుతి, బర్ల సూరి, కౌన్సిలర్లు గుడికందుల అజయ్, రెబస్ మహేష్, రమేష్, జాకీర్, లవ కుమార్ పాల్గొన్నారు.

సీనియర్ ఛాయాచిత్రకారుడు శ్రీనివాసుకు ఛాయాచిత్ర సేవా పురస్కారం

మల్లాపూర్ ప్రభాతవార్త : మల్లాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ ఛాయాచిత్రకారుడు దురిశెట్టి శ్రీనివాసుకు నేను సైతం ఛాయాచిత్ర ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఛాయాచిత్ర సేవా పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు. మంగళవారం ట్రస్ట్ బృందం శ్రీనివాసును ఇంటర్వ్యూ చేసి, ఫోటోగ్రఫీ రంగంలో ఆయన అందించిన సేవలను గుర్తించింది. ఎన్నో ఏళ్లుగా ఛాయాచిత్రకారుడిగా సేవలందిస్తున్న శ్రీనివాసు ప్రస్తుతం నిరుపేద కుటుంబ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. ఆయన పరిస్థితులను తెలుసుకున్న ట్రస్ట్ ప్రతి నెల రూ.1,116 ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఛాయా చిత్రకారులు మండలోజు శ్రీనివాస చారి, కమ్మరి రామకృష్ణ చారి, ఇరుకుల్ల వీరేశం తదితరులు ఉన్నారు.



ఘనంగా వినాయక చవితి వేడుకలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్ పల్లి డివిజన్ లో వినాయక చవితి వేడుకలు వైభవంగా జరిగాయి. పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వెండి వినాయకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబుసంతోషిని దంపతుల ఆధ్వర్యంలో వాసవి గార్డెన్‌లో వెండి వినాయకునికి పాలాభిషేకం, అష్టోత్తర శతనామావళి, సువర్ణ పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఎల్మి రవి, దేవాలయ అధ్యక్షుడు చాడ సురేష్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, వాసవి గార్డెన్ అధ్యక్షుడు కోట కిరణ్ కుమార్, కంభం పాటి భాస్కర్, నరేంద్రుల రవి, చిట్టిమిల్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి నవీన్, జిల్లా అదనపు కార్యదర్శి చాడ చందు, వెలగందుల లక్ష్మీన రసయ్య, ఎలగందుల జలంధర్, అక్కినపల్లి సందీప్, విద్యా కమిటీ అధ్యక్షుడు పడిగల శ్రీనివాస్, చింత లవకుమార్, ఆమెటి సందీప్ కుమార్, చిలమంతుల శివ, బండారి శివ, బండారి ప్రసాద్, బండారి గోపి కృష్ణ, ర్యాగల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త



పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఆర్థిక భరోసాగా నిలుస్తోందని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలాగే ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మంగళవారం మెట్‌పల్లి పట్టణ, మండలానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు రూ.9.73 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సంజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఇబ్రహీంపట్నం రైతు వేదికలో 22 మంది లబ్ధిదారులకు రూ.3.74 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ రెండు కార్యక్రమాల్లో కలిపి 57 మంది లబ్ధిదారులకు రూ.13.47 లక్షల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం అందించారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొంత అండగా ఉంటుందని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర రావు, పూదారి సుధాకర్ గౌడ్, అంగడి పురుషోత్తం, ఇట్టేడు ప్రతాప్ రెడ్డి, తిరుపతి, బండ రాజేందర్ యాదవ్, పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లు వేగవంతం చేయాలి

మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

వినాయక నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను వేగవంతం చేసి, మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అధికారులను ఆదేశించారు. స్థానిక మహాలక్ష్మమ్మ దేవాలయ ప్రాంగణంలోని వట్టి వాగు నిమజ్జన ప్రాంతాన్ని మంగళవారం వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్తో కలిసి చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన ఘాట్ వద్ద కొనసాగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. పారిశుధ్యం, విద్యుత్ దీపాలు, భద్రతా చర్యలు, భక్తుల సౌకర్యాలకు సంబంధించిన అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యుత్ దీపాలు, భద్రతా చర్యలను పటిష్టం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, డీఈ, ఏఈ, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా : ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



ఇల్లంతకుంట, ప్రభాతవార్త పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసాగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి అందజేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మంగళవారంమండల పరిషత్ కార్యాలయంలోపలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు.మొత్తం రూ.25 లక్షల 47 వేల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మండలానికి 27 సార్లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.పేద ప్రజల సంక్షేమం,వైద్య సహాయం, సామాజిక భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.అనంతరం మండల కేంద్రములో నిర్మిస్తున్న ఆసుపత్రి పనులను పరిశీలించారు.నాణ్యతలో ఎలాంటి తేడాలు రాకుండా చూడాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజు,ప్యాక్స్ చైర్మన్ వుట్కూరి వెంకటరమణారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



నిమజ్జనంపై యువజన సంఘాల తీర్మానం

ఎల్లారెడ్డిపేట,సెప్టెంబర్ 15,ప్రభాత వార్త ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పపూర్ గ్రామంలో వినాయక మండపాలను నిర్వహిస్తున్న వివిధ యువజన సంఘాల సభ్యులతో ఈరోజు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీమతి ఇల్లేందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ సమన్వయంతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ నిర్ణయానికి అన్ని యువజన సంఘాల సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించి, సంబంధిత తీర్మానాన్ని సర్పంచ్ ఉపసర్పంచ్ లకు అందజేశారు.ఐక్యతతో వినాయక నిమజ్జనం శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతం చేద్దాం అని తీర్మానించారు.



అసత్యపు రాతలు కల్పించి రాస్తే తాటతీస్తాం

ముస్తాబాద్ ప్రభాత వార్త: ముస్తాబాద్ మండల కేంద్రములో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యములో మంగళవారం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు కొమ్మెట రాజు మాట్లాడుతూ హమారా ప్రసాద్ అలియాస్ నాగుల వరప్రసాద రావు అనే వ్యక్తి ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవిత చరిత్ర పై కల్పిత నాయకుడు అనే పుస్తకాన్ని రాశానని,ప్రింట్ కూడా అవుతుందని వివిధ చానెల్ లో చూస్తున్నాం.అంబేద్కర్ పై అసత్యా ప్రచారాలతో కల్పించి రాస్తే తాట తీస్తామని దళిత సంఘాల నాయకులుహెచ్చరించారు.చదివే రాని హమారా ప్రసాద్ అంబేద్కర్ పై చరిత్ర రాయడం ఆశ్చర్యానికి గురి చేస్తోందని దళిత సంఘాల నాయకులు అన్నారు.హమారా ప్రసాద్ కు అంబేద్కర్ అంటే ఈర్ష్యా,ద్వేషం ఉందని,రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు.దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ చరిత్రను కల్పించి రాయకుండా అడ్డుకోవాలని అన్నారు.దళిత వ్యతిరేక శక్తులు హమారా ప్రసాద్ తో ఇలాంటి అసత్య రాతలు రాయిస్తున్నారని, వెంటనే ఇతనిపై దళిత బహుజన నాయకులు దేశద్రోహం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు.దీనిపై దళిత మేదావులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో సుంచు మల్లేష్, సడిమెల ఏళ్ళము,కొల్లూరి నాగరాజు,పర్వారాములు పాల్గొన్నారు.



ప్రహరీ గోడ నిర్మాణానికి ఆర్థిక సాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త మండలములోనిదాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి స్ట్రీట్ కాస్ ఐ,ఏ,ఆర్,హైదరాబాద్ కళాశాల వారు మంగళవారం ఆర్థిక సాయమందించారు. ప్రధానిపాధ్యాయులు రాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోఆమె మాట్లాడుతూ ప్రహరీ గోడ నిర్మాణంనకు సుమారు మూడు లక్షల ఆర్థిక సాయం అందించారని తెలిపారు. గతములో ఇదే పాఠశాలకు హౌస్ డ్రెస్సెస్ పాఠశాల పెయింటింగ్ మరియు విద్యార్థుల షూస్ కు సుమారు ఒక లక్ష 80 వేలు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ రేణుక నాగరాజు ఉప సర్పంచ్ అనిత విక్రం,ప్రధానోపాధ్యాయులు తిరుపతి,బాల గౌడ్, స్ట్రీట్ కాస్ ప్రతినిధులు నవ్య,నిరూప్,కావ్య, దేవకి,మేఘన ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త ఎరువుల ధరలపై రైతుల ఫిర్యాదుప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు మంగళవారం మండలములోని వల్లంపట్ల రైతు వేదికలో సమావేశం నిర్వహించారు. వ్యవసాయ అధికారి ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం,దాని ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రైతులు గ్రామంలోని ఫెర్టిలైజర్ దుకాణాల్లో ఎరువుల బస్తాలను అడ్డగోలు ధరలకు విక్రయిస్తున్నారని వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకువచ్చారు.(ఎరువుల దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించి,నిర్ణయించిన ధరలకే విక్రయించేలా సూచించాలని కోరారు.రైతుల సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారి ప్రవీణ్ తెలిపారు.కార్యక్రమంలో వాలంటీరు అరుణ్,ఏఈఓ రవళి,సి ఆర్ పి లు అనసూయ,అమీదా,రైతులు పాల్గొన్నారు.



నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త :వినాయక నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా విజయవంతం చేయాలని సిరిసిల్ల ఆర్డీవో శ్రీధర్‌బాబు, డీఎస్పీ నాగేంద్రచారి స్పష్టం చేశారు. మంగళవారం పట్టణ పరిధిలోని మానేరు వాగు బ్రిడ్జి వద్ద నిమజ్జనం కోసం చేపడుతున్న ఏర్పాట్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఘాట్ల వద్ద బారికేడ్ల నిర్మాణం, విద్యుద్దీపాల అమరిక, భారీ క్రేన్ల ఏర్పాటు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా బందోబస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల టౌన్ సీఐ శ్రీనివాస్, రూరల్ సీఐ నాగేశ్వరరావు, ఎస్సై అశోక్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త



ఖర్దుంగ్‌లా ఛాలెంజ్‌లో సత్తా చాటిన సిరిసిల్ల కానిస్టేబుల్ అనిల్



ఎస్పీ మహేష్ బి. గితే ప్రశంసలు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: లద్దాఖ్‌లో సముద్రమట్టానికి 17,618 అడుగుల ఎత్తున నిర్వహించిన ప్రతిష్ఠాత్మక ‘ఖర్దుంగ్ లా ఛాలెంజ్’లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ అనిల్ అద్భుత ప్రతిభ కనబరిచారు. ప్రతికూల వాతావరణం, అత్యంత క్లిష్టమైన కొండ మార్గాలను అధిగమించి 72 కిలోమీటర్ల అల్ట్రా మారథాన్‌ను 13 గంటల 23 నిమిషాల 54 సెకన్లలో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ఘనత సాధించిన కానిస్టేబుల్ అనిల్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రత్యేకంగా అభినందించారు. మార్గమధ్యంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా, బలమైన సంకల్పంతో లక్ష్యాన్ని చేరుకున్నానని సందర్భంగా అనిల్ పేర్కొన్నారు.



మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త మండలములోని కందికట్కూర్‌లో మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం పరామర్శించారు.గ్రామానికి చెందిన దొమ్మాటి నర్సయ్య,బిగుళ్ల రాజకుమార్ మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు.మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కుటుంబ సభ్యులకు ధైర్యం నింపారు.ఈ సందర్భంగా వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు యాస తిరుపతి,బిగుళ్ల విజయ్,రోషాలు, కొమురయ్య తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డి ఆశయాలు కొనసాగించాలి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలం గాలివల్లి గ్రామంలో కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి స్మారక స్థూపానికి సిపియం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య మంగళవారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నిర్మాణంలో ఒక్కరైన బద్దం ఎల్లారెడ్డి ప్రజల్ని ఎంతో చైతన్యం చేసి జైలు జీవితం గడిపారని కొనియాడారు.ఈ ప్రాంత ప్రజలను కాకుండా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లో ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రాములు,ప్రభాకర్ అనిల్,పసుల నరేష్,అనిల్,బంగారి రమేష్,జాన్ పాల్గొన్నారు.

నాటుసారా విక్రయాలపై ఎక్సైజ్ దాడులు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 15,ప్రభాత వార్త ఎల్లారెడ్డిపేట మండలంలోని ఆల్మాస్‌పూర్ తండా, గుంటపల్లి చెరువు తండా, కిస్తునాయక్ తండా, అక్కపల్లి తండాల్లో మంగళవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఆల్మాస్‌పూర్ తండాలో రెండు అక్రమ గుడుంబా కేసులు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. వారి నుంచి 6 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు.అలాగే 100 లీటర్ల బెల్లం పులుపు ను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ విజేందర్ రెండ్ల, హెడ్ కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కరుణాకర్, వర్మ, ప్రేమలత పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం పేదల పక్షపాతి : ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం పేదల పక్షపాతిగా వ్యవహరిస్తూ వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.పార్టీలు మారి ప్రభుత్వాన్ని విమర్శించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించిన తిప్పన్నపేట్ గ్రామానికి చెందిన చింతకుంట రాజా నర్సయ్య భార్య లక్ష్మికి,విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఆయన పంపిణీ చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారునికి 50 వేల నగదు చెక్కుతో పాటు 4 లక్షల 50 వేల విలువైన బాండ్లను, మొత్తం రూ. 5 లక్షల ప్రమాద పరిహారాన్ని ఎమ్మెల్యే అందజేశారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి తగిన న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ పంపిణీ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య,టిపిసిసి కార్యదర్శి బండ శంకర్,కోఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, కౌన్సిలర్లు తిరుమలయ్య,పిట్ట ధర్మరాజు,కాంగ్రెస్ నాయకులు సమీం



డ్ల శ్రీనివాస్,అడువల లక్ష్మణ్, బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి,రౌతు గంగాధర్,ములసపు మహేష్,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్,విద్యుత్ శాఖ ఏడీఈ జవహర్ నాయక్, ఏఈలు ప్రవీణ్, సుందర్, గట్టు రాజులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సమాజ వికాసంలో
ఉపాధ్యాయుల పాత్ర అపూర్వం...

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం ఎం ఆర్ సి ఆవరణలో విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు మరియు జిల్లా స్థాయి అవార్డు గ్రహితలు అయినటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కొలిచాల సత్య రాజు జి హెచ్ ఎం గ్రేడ్ 2 జెడ్ పి హెచ్ ఎస్ కొల్వాయి. సంగు కుమార స్వామి ఎస్.ఏ గణితం, జెడ్.పి హెచ్.ఎస్ తుంగుర్,కాసం వేణు గోపాల్ ఎస్.ఏ ఇంగ్లీష్, ఎంపీ యు పి ఎస్ కాండ్లపల్లి, మహమ్మద్ ముజాకిర్ పాషా ఎస్ ఏ తెలుగు, ఎంపీ యు పి ఎస్ మంగెల, దొనకంటి రజిత ఎస్.ఏ బయో సైన్స్, ఎంపీ యుపిఎస్ తళ్ళధర్మారం, వొజ్జల లక్ష్మి ఎస్ ఏ తెలుగు, జడ్పీహెచ్ ఎస్ బీర్పూర్,కేషిపెద్ది జయ లలిత ఎస్సే హిందీ, జెడ్ పి హెచ్ ఎస్ బీర్పూర్ , బోయినపల్లి చంద్ర శేఖర్ ఎస్ ఏ ఇంగ్లీష్, జెడ్ పి హెచ్ ఎస్ కొల్వాయి,ఆది వెంకటలక్ష్మి ఎస్ ఏ ఇంగ్లీష్, జెడ్ పి హెచ్ ఎస్ నర్సింహులపల్లి ,గజ్జెల చుక్కయ్య ఎస్సే హిందీ, జెడ్ పి హెచ్ ఎస్ నర్సింహులపల్లి, తీరుకోవెల హేమలత ఎస్.ఏ హిందీ, జెడ్ పి హెచ్ ఎస్ తుంగుర్,దాకూరి సుజిత్ ప్రసన్న కుమార్ ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఏం ఎంపీ యుపిఎస్ కొల్వాయి,భుక్యా స్వరూప ఎస్ జి టి రేకులపల్లి, గొడుగు మధుసూధన్ ఎస్ జి టి కాండ్లపల్లి, నారేడ్ల భూమారెడ్డి ఎస్ జి టి కాండ్లపల్లి, కే. జీ.బి.వి ఎస్.ఓ రజిత తుంగూరు కి చెందిన ఉపాధ్యాయుని



ఉపాధ్యాయులనకి సన్మాన కార్యక్రమం సర్టిఫికెట్ల ప్రధానం మండల విద్యాశాఖ అధికారి సిరుప నాగభూషణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో, భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని, క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల నిరంతర కృషి వర్ణనాతీతమని వక్తలు కొనియాడారు. అంకితభావంతో సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గౌరవించుకోవడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో భీమేష్ ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొల్వాయి హెచ్ఎం సత్యరాజ్, కిరణ్,ఎంఆర్సీ సిబ్బంది మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



మట్టి వినాయకులను పూజిద్దాం.. ప్రకృతిని రక్షిద్దాం.

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలో "మట్టి వినాయకులను పూజిద్దాం ప్రకృతిని రక్షిద్దాం" అనే నినాదంతో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక లక్ష్మీ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్స్ షాపు నిర్వాహకులు సర్ద రవితేజ ఆధ్వర్యంలో గ్రామంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సర్ద రవితేజ మాట్లాడుతూ... విఘ్నేశ్వరుని పూజించి విఘ్నాలను తొలగించుకుని, అందరికీ మంచి జరగాలని కోరుకునే తొలి పండుగ వినాయక చవితి అని తెలిపారు. ఏ కార్యక్రమమైనా ప్రథమంగా గణపతిని పూజించిన తర్వాతనే నిర్వహిస్తామని, అలాంటి వినాయకుని ప్రకృతి ప్రసాదించిన మట్టితో తయారుచేసి పూజించడం ఎంతో శుభకరమని పేర్కొన్నారు. మట్టి గణపతులను పూజించడం ద్వారా జీవులకు, మానవులకు, పర్యావరణానికి ఎటువంటి నష్టం వాటిల్లదని, దానివల్ల మంచి జ్ఞానం సిద్ధిస్తుందని స్పష్టం చేశారు.ప్రకృతి ప్రసాదించిన వరం మట్టి అని, మట్టి వినాయకుల వినియోగాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం తన షాపు వద్ద ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, వరుసగా ఇది రెండోసారి అని తెలపడం జరిగింది.ప్రకృతిని రక్షించడం కోసం సర్ద రవితేజ సొంత ఖర్చులతో మట్టి వినాయకులను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం పట్ల తుంగూరు గ్రామస్తులు, యువకులు ప్రాంత ప్రజలు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.



అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ కల్లెడ3 అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ గాయత్రి పరశురాం ఆధ్వర్యంలో ఖిపోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రానికి విచ్చేసిన తల్లులు,పిల్లలతో కలిసి పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం సర్పంచ్ గాయత్రి పరశురాం మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ పోషకాహార ప్రాధాన్యతను గుర్తించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని తెలిపారు.ముఖ్యంగా మన ఇంటి పెరట్లో పండించుకునే తాజా కూరగాయలు, ఆకుకూరలు,పండ్లను నిత్యం ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరానికి కావలసిన విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కళావతి, పుష్పలత,రాణి,జల తో పాటు గ్రామానికి చెందిన తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

అక్రమ తవ్వకాలను నిలిపివేయాలి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సహజ గుట్టలు కొండ ప్రాంతాలలో ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు లేకుండా,నిబంధనలను ఉల్లంఘిస్తూ జరుగుతున్న అక్రమ తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని గ్రామ సర్పంచ్ కుక్కు నూరి వంశీ ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గం ప్రజలు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. అనుమతుల దుర్వినియోగంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,ఈ అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు మైన్స్ అండ్ జియాలజీ, ఆర్‌డిఓ కార్యాలయాల్లో ఏకగ్రీవ తీర్మాన ప్రతులను సమర్పించారు.నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాలతో గుట్టలను తవ్వుతూ మట్టి,రాళ్లను ఇతర ప్రాంతాలకు తరలించడం వల్ల గ్రామంలో పర్యావరణ సమతుల్యత తీవ్రంగా దెబ్బతింటో ందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చిన్నారులకు పౌష్టికాహారమే ప్రాణాధారం..

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ

బీర్ పూర్ ప్రభాత వార్త.జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం చల్ల ధర్మారం గ్రామంలో పోషణ మాసం షెడ్యూల్లో భాగంగా స్థానిక అంగన్వాడి 1,2 కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ్ మాసం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా పోషణ్ మాస్ం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, పిల్లలకు ఇంట్లోనే తయారుచేసిన పౌష్టికాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్ శ్రీమతి ఎస్. సువర్ణ పిలుపునిచ్చారు. పిల్లల ఎదుగుదలకు ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని ప్రతిరోజు అందించాలి. విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా లభించే ఆకుకూరలు, పప్పు దినుసులు, సీజనల్ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి. 6 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రతిరోజు క్రమం తప్పకుండా బాలామృతం తినిపించాలని సూచించారు.ఈ వేడుకల సందర్భంగా చిన్నారులకు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పోషకాహార అవగాహనపై వీధుల్లో ర్యాలీ నిర్వహిం చి, హాజరైన వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సి హెచ్ వినోద లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి లివిన్ కుమార్, అంగన్వాడీ టీచర్లు హనుమక్క, సీతు బాయ్, ఆశా కార్యకర్త రాజేశ్వరి, తల్లులు, బాలికలు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ సెక్టార్ ధర్మారం మొదటి అంగన్వాడీ కేంద్రంలో ఖిపోషణ మాసంఖి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ సరిత ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు సూపర్వైజర్ పవిత్ర ముఖ్య అతిథిగా హాజర య్యారు. స్థానికంగా లభించే పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో తల్లులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గణేష్ నగర్ గణనాథునికి పూజలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నగర్ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద నిత్య పూజలు, భోగాల కార్యక్రమా న్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తు న్నారు. గణేష్ నగర్ సంక్షేమ మండలి గౌరవ అధ్యక్షులు చెన్నమనేని సంతోష్ రావు, అధ్యక్షులు ఎల్లాల రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కమటాల రవీందర్ తోపాటు పాము సత్యనారాయణ, యాళ్ల అమర్‌నాథ్ రెడ్డి, యాచమనేని వెంకట రామారావు, ముదిగంటి సంతోష్ రెడ్డి, సంగని చంద్రశేఖర్, తాటిపర్తి అంజిరెడ్డి, ఎల్లబోయిన రమేష్ బాబు, పడకండి శ్రీనివాస చారి, పల్లెర్ల ప్రభాకర్, యాదగిరి రామారావు, ఎల్.జి. గార్డెన్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలన్నదే లక్ష్యం

వచ్చే విద్యాసంవత్సరం అందుబాటులోకి యంగ్ ఇండియా స్కూల్

యాదవులపల్లిలో శరవేగంగా నిర్మాణ పనులు

మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, ప్రభాత వార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వచ్చే విద్యాసంవత్సరం నుంచి అందుబాటులోకి రానుందని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.మంగళవారం తిమ్మాపూర్ మండలం యాదవుల పల్లిలో సుమారు రూ.200 కోట్లతో నిర్మిస్తున్న పాఠశాల భవన పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. పనులు శరవేగంగా, నాణ్యతతో జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనతో ఈ పాఠశాలలు నిర్మిస్తున్నామని తెలిపారు. నిర్దిష్ట గడువులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెగా ప్రాజెక్ట్ మేనేజర్ అమరేందర్ రెడ్డి, డివిజనల్ ఇంజినీర్ కృష్ణకుమార్, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





విజన్ హై స్కూల్‌లో ఘనంగా హిందీ దివస్

కొత్తపల్లి,సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త) కరీంనగర్ నగరం రేకుర్తి లోని విజన్ హై స్కూల్ లో హిందీ దివస్ (హిందీ డే)వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల హిందీ ఉపాధ్యాయులను కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ హిందీ భాష మన జాతీయ భాష, భారత దేశంలో అత్యధికంగా ప్రజలు మాట్లాడుతున్న భాష హిందీ భాషనే అని అన్నారు ప్రపంచంలోనే అత్యధికంగా మాట్లాడుతున్న భాషలలో హిందీ భాష 3వ స్థానంలో ఉందని కావున హిందీ భాషను విద్యార్థిని విద్యార్థులు అందరూ తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు పాఠశాల డైరెక్టర్ సందవేణి వెంకట్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



ఉచిత శానిటరీ నాప్కిన్ల పంపిణీ

మల్యాల, ప్రభాతవార్త ; మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులకు మంగళవారం కెర్నెక్స్ మైక్రోసిస్టమ్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీతారామరాజు మంతెన ఆధ్వర్యంలో శానిటరీ నాప్కిన్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోతె శివరామకృష్ణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినులు ప్రతి నెలా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యల కారణంగా చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు, మహిళల ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై అవగాహన పెంచడంతో పాటు, విద్యార్థినులకు అండగా నిలవడమే తమ సంస్థ లక్ష్యమని ఈడి సీతారామరాజు మంతెన అన్నారు. భవిష్యత్తులో కూడా కెర్నెక్స్ మైక్రోసిస్టమ్స్ సంస్థ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని ఆయన అన్నారు,

మోడల్ స్కూల్ విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

మల్యాల, ప్రభాతవార్త; జాతీయ అంధత్వ నివారణ, రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం లో భాగంగా, మంగళవారం మల్యాల మండలంలోని నూకపెల్లి మోడల్ స్కూల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు, ఈ సందర్భంగా, పాఠశాల చెందిన 300 మందిని విద్యార్థులను పరీక్షించగా అందులో కంటిలోపం కలిగినటువంటి 22 మంది విద్యార్థులను మందిని గుర్తించారు, వీరికి త్వరలో ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా అంతత్వ నివారణ అధికారి రాజేందర్ రెడ్డి తెలిపారు, కార్యక్రమంలో నేత్రాధికారి కె ,తిరుపతి, ఆర్.బి.ఎస్.కె వైద్యులు స్వాతి, ఫార్మసిస్ట్ శ్రీలత, ఏఎన్ఎం రవళి పాల్గొన్నారు,





ఆరోగ్య తెలంగాణనే కాంగ్రెస్ లక్ష్యం

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త : ఆరోగ్య తెలంగాణనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 50 పడకల ఆస్పత్రి భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే కవ్వంపల్లి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులో అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 50 పడకల ఆస్పత్రికి నిధులు మంజూరు చేశారని, వీటి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, వచ్చే సంవత్సరం జూన్ మాసానికల్లా ప్రారంభించేలా ఈ ఆస్పత్రి భవనాన్ని అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. నూతన ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 15 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, ఇందులో రూ. 13 కోట్ల రూపాయల వ్యయంతో ఆస్పత్రి భవన నిర్మాణాలు చేపడుతున్నట్లు, అలాగే రూ. రెండు కోట్ల రూపాయలను ఆస్పత్రి ఎక్విప్మెంట్ల కోసం వెచ్చించనున్నారని తెలిపారు. అలాగే నర్సింగ్ కళాశాలను మంజూరు కోసం ప్రయత్నిస్తున్నానని, త్వరలోనే ఆ కళాశాలను కూడా సాధిస్తానని డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ తహసీల్దార్ విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, ప్యాక్స్ చైర్మన్లు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, రొంటాల లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులు మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్, బోళ్ల మురళీధర్,తోట శ్రీనివాస్, బొంగోని సునిల్, కనకం కుమార్, చిరంజీవి, గూడల మహేందర్, టేకుమల్ల అంజయ్య, ఇర్ఫాన్, కోండ్ర సురేష్, తమ్మిశెట్టి రాజేశ్, కానిగంటి రమేశ్,కనకరాజు,మీస సత్యనారాయణ, దూలం వీరస్వామి, డాక్టర్ సల్మాన్, ఏఈ అర్బజ్, కాంట్రాక్టర్ మేడి రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతులనే పూజిద్దాం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ లోని 43వ డివిజన్ లో ముమ్మరంగా మట్టి వినాయక ప్రతిమలను సోమవారం రోజున పంపిణీ చేసిన కార్పొరేటర్.విశేష సంఖ్యలో పాల్గొన్న డివిజన్ మహి ళలు, స్థానిక ప్రజలు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా కరీంనగర్ నగరంలోని 43వ డివిజన్ గోదాం గడ్డ క్యాంపు కార్యాలయం వద్ద మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం జరిగింది.డివిజన్ ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను కార్పొరేటర్ పొన్నం లక్ష్మీ,మొండయ్య లు అందజేశారు.ప్రకృతి వైపరీత్యాలు,నీటి కాలుష్యం పెరిగి పోతున్న ప్రస్తుత కాలంలో పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ మరియు ప్రమాదకర రసాయన రంగులతో తయారుచేసిన విగ్రహాల వల్ల జలాశయాలు కలుషి తమై జీవజాలానికి ముప్పు వాటిల్లుతోందన్నారు. అందుకే శాస్త్రోక్తంగా, పర్యావరణ హితంగా మట్టి గణపతులను పూజించడమే అత్యుత్తమమని స్పష్టం చేశారు.



కరీంనగర్ వార్త





ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.సర్ ఎం. విశ్వేశ్వరయ్య 164 వ జయంతిని పురస్కరించుకొని కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జనరల్ సెక్రెటరీ జీ. శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాలార్పించారు. అనంతరం జనరల్ సెక్రెటరీ జి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సర్ ఎం విశ్వేశ్వరయ్య నిజమైన ఇంజినీర్ కు స్ఫూర్తి ప్రతీక. విద్యార్థులు అయన ఆదర్శాలను అలవర్చుకొని తీసుకొని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని,భవిష్యత్ భారతదేశ నిర్మాణం లో ఇంజనీర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరి, డి. శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ మెంబర్, వి. వినోద్, సి. హెచ్. ప్రకాష్ రెడ్డి, ప్రిన్స్ పాల్ సీ. హెచ్, శ్రీనివాస్, ఇంచార్జి జె. సంధ్యా పాల్గొన్నారు.



అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో గణనాధునికి 108 రకాల ప్రసాదాలు

కొత్తపల్లి సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త) గణనాథుడు సకల బాధల నుండి విముక్తి కల్పించేవాడని విజ్ఞాలను తొలగించి చక్కని విద్యను అందించే వాధని ఉజ్వలమైన భవిష్యత్తును ప్రసాదించేవాడు గణనాథునని అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు డాక్టర్ వి. వనజా నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో శ్రీ విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రెండో రోజు లో భాగంగా 108 రకాల ప్రసాదాలతో మహా ప్రసాదాం సమర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ కార్యక్రమం చాలా విశిష్టమైనదని భక్తుల్లో నూతన ఉత్సాహాన్ని పెంపొందిస్తుందని వారు చెప్పారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గణ నాథునికి సమర్పించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు వేడుకలలో భాగంగా స్వామి వారికి మహాహారతి ఇచ్చారు. కార్యక్ర మం లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

రికవరీ చేసిన ఫోన్ అందజేత

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : తీగలగుట్టపల్లి గ్రామానికి చెందిన బత్తిని మహేష్ ఇటీవల పోగొట్టుకున్న రెడ్‌మి మొబైల్ ఫోన్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ సాంకేతికతతో నిజామాబాద్‌లో రికవరీ చేశారు. ఈ ఫోన్‌ను కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఫోన్‌ను చాకచక్యంగా రికవరీ చేసిన పీసీ రామ్‌సాయి, పీసీ పద్మజలను రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి అభినందించారు. పోయిన ఫోన్లను బ్లాక్ చేసి, రికవరీ చేసేందుకు ఈ పోర్టల్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.



భూమికోసం... భుక్తికోసం... వెట్టిచాకిరీ విముక్తి కోసం...

పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర!

సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్



జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు తెలంగాణ ప్రాంతంలో సాగించిన చారిత్రాత్మక సాయుధ రైతాంగ పోరాట చరిత్రను నేటి పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జమ్మికుంటలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డిసిఎంఎస్ నుండి బొమ్మల గుడి, గాంధీ చౌరస్తా ప్రధాన వీధుల గుండా మోత్కులగూడెం చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ... 1946 నుండి 1951 వరకు ఐదు సంవత్సరాల పాటు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కుల, మత, ప్రాంత, భాషలకు అతీతంగా, కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా నాయకత్వంలో నాడు భూస్వాములు, దొరలు, జాగీర్దారులు, జమీందారులు, నైజాం నవాబుకు వ్యతిరేకంగా ఉధృతంగా సాగిందని గుర్తుచేశారు. ఈ పోరాట ఫలితంగానే తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచబడిందని, 3,500 గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటయ్యాయని ఆయన వివరించారు. నాడు కమ్యూనిస్టుల పోరాటాన్ని నిజాం రాజు ఎదుర్కోలేరని గ్రహించిన నెహ్రూ, పటేల్ ప్రభుత్వం, తెలంగాణ రాజ్యాన్ని తమ చేతుల్లోకి తెచ్చుకోవాలనే ఉద్దేశ్యంతో హడావిడిగా 1948 సెప్టెంబర్ 13న పటేల్ సైన్యాన్ని రంగంలోకి దించి, సెప్టెంబర్ 17న నిజాం రాజ్యాన్ని భారత దేశంలో విలీనం చేసిందన్నారు. అయితే రజాకారులతో కుమ్మక్కై ప్రజల్ని హింసించిన నిజాం రాజును జైల్లో వేసి శిక్షించాల్సింది పోయి, పటేల్, నెహ్రూలు ఆయనను ఎలాంటి చరిత్ర లేకుండా ఖిరాజ్ ప్రముఖ్‌గా పదవిలో కూర్చోబెట్టడం ద్వారా వారు భూస్వాముల పక్షాన ఉన్నారని తేలిపోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్, కమిటీ సభ్యులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, భాషిర సంపత్ రావు, రాచపల్లి ఐలయ్య, బైరం సమ్మయ్య, గేర రాజకుమారి, కన్నం సదానందం, రాచపల్లి తిరుపతి, సాగర్ల కుమార్, రంజిత్, పోచయ్య, రాజు, పుల్ల కరుణాకర్ నాయకులు పాల్గొన్నారు.

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.. మున్సిపల్ చైర్మన్



జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా వరద నీరు వల్ల ఇబ్బందులు ఎదురయ్యే హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రధాన కాలువ, శ్రీరామ హాస్పిటల్ నుండి అంబేద్కర్ కాలనీ వైపు వెళ్లేటువంటి ప్రధాన కాలువ, రామన్నపల్లి, నాయిని చెరువు లోతట్టు ప్రాంతాలను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సందర్శించారు. ఎల్లప్పుడూ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కరెంటు స్తంభాలు, ఎండిపోయిన చెట్లు, మట్టి గోడలు ఉన్న ఇంటిలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పొనగంటి రాము, కొలకాని రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, కిరణ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలు షురూ



కమలాపూర్: ప్రభాత వార్త. కమలాపూర్ మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి సంబరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం నుంచే వాడవాడలా లంబోదరుడి విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేశారు. రంగురంగుల విద్యుత్ కాంతులు, పూలతో అందంగా అలంకరించిన మండపాల్లో కొలువుదీరిన గణనాథులు విశేష పూజలందుకుంటున్నారు. "గణపతి బప్పా మోరియా" నామస్మరణతో ఊరూవాడా మారుమోగిపోతోంది. మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తులు మండపాలను దర్శించుకుని ఏకదంతుడికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. నవరాత్రి వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుగుతుండటంతో మండపాలన్నీ ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్నాయి. ముఖ్యంగా గూడూరు గ్రామంలో యువజన సంఘాలు, కుల సంఘాలు, చిన్నారులు ఉత్సాహంగా విభిన్న ఆకారాల్లో వినాయక విగ్రహాలను నెలకొల్పి పూజలు నిర్వహించారు. పిల్లలు, పెద్దలు అందరినీ చల్లగా చూడాలని గణనాథుడిని వేడుకున్నారు.

పశు సంపదను పెంపొందించడం మనందరి బాధ్యత ఏఎంసీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి



కమలాపూర్: ప్రభాతవార్త. కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కన్నూర్ గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ తౌటం ఝాన్సీరాణి మాట్లాడుతూ, వ్యవసాయం పూర్తిగా యాంత్రీకరణ కావడంతో రైతులు పశుపోషణను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రైతు పశు సంపదపై దృష్టి పెడితే సేంద్రియ ఎరువు లభించడంతో పాటు, ఆరోగ్యకరమైన పంటలను పండించవచ్చని సూచించారు. అందుకే పశు ఉత్పత్తిని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ పుల్లూరి శోభ శ్రీనివాసరావు, పాక్స్ చైర్మన్ పేరాల సంపత్ రావు, కార్యదర్శి జన్ను యాకయ్య, డైరెక్టర్లు వంటకాల అనిల్ రెడ్డి, సముద్రాల కృష్ణ, జనగాని శివకృష్ణ, గట్టు శ్రీధర్, ఉరుసు తిరుపతి, ఆకినపల్లి భిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి, మిల్కూరి శ్రీనివాస్, వెటర్నరీ సిబ్బంది, మార్కెట్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు నల్లని సురేష్, పల్లె సంతోష్, అబ్బర వేణి అనిల్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించిన హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేయాలి



జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాత వార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను అవమానపరుస్తూ, ఆయనను ఖిల్పిత గాంధీఖిగా వర్ణిస్తూ పుస్తకాన్ని విడుదల చేయబోతున్న దళిత ద్రోహి హమారా ప్రసాద్ దుశ్చర్యను ఖండిస్తూ హుజూరాబాద్‌లో అఖిలపక్ష, ప్రజాసంఘాల జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. లేనిపక్షంలో హుజూరాబాద్‌లో మొదలైన ఈ నిరసన సెగ హైదరాబాద్‌కు చేరుకుంటుందని, దీనికి ప్రభుత్వంతో పాటు అధికార, ప్రతిపక్ష పార్టీలలోని బడుగు, బలహీన వర్గాల ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొల్లు బాబు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామచందర్, బిసి జేఏసి నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న, తాళ్లపల్లి రమేష్, ఇప్పకాయల సాగర్, కొలిపాక క్రాంతికుమార్, కన్నెబోయిన జంపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల ఓదెలు, కౌన్సిలర్ బోరగాల మొగిలి, ఇల్లందుల సమ్మయ్య, స్వేరో నాయకులు ఆకినపల్లి ప్రవీణ్ కుమార్, గడప రాజు, మిడిదొడ్డి రాజు, తునికి వసంత్, శనిగరం రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమగ్ర భూ రీ సర్వేపై గ్రామసభ



వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలము బ్రాహ్మణపల్లి గ్రామములో నేడు సమగ్ర భూ రీ సర్వే లో భాగంగా గ్రామ నిర్వహించబ డుతుం దని మండల తహసిల్దార్ ముద్దసాని రమేష్ మంగళ వారం తెలిపారు. ఈ సభకు హుజూరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి జలకుమారి, ఏడి డిపార్ట్మెంట్ ఆఫ్ సర్వే, గ్రామ సర్పంచ్ మండల కుమారస్వామి తో పాటు మండల వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొంటారని వివరించారు.

హుజూరాబాద్ వార్త







అంబరాన్నంటిన

వినాయక ప్రతిష్ట సంబరాలు..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

హుజూరాబాద్ నియోజకవర్గంలో సోమవారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఇటు పట్టణాలలో, అటు గ్రామాలలో ఎక్కడ చూసిన బోరున కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మంటపాల నిర్వహాకులు, పిల్లలు, పెద్దలు, మహిళలు అంబరాన్నంటే సంబరాలతో ఉదయం 5గంటల నుండి రాత్రి పొద్దుపోయేదాక విగ్రహాల ప్రతిష్ట సందడిలో మునిగి తేలిపోయారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఈసారి హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిదిలో పెద్ద సంఖ్యలో వినాయక మంటపాలను ఏర్పాటు చేసి చెవులు ప్రతిధ్వనించే డిజె శబ్దాలతో మైకులు మారిమ్రోగిపోతున్నాయి. జమ్మికుంట పట్టణంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) తన చిన్ననాటి సుభాష్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సంవత్సరాల తరబడి ప్రతియేట వినాయక చవితి ఉత్సవాలలో క్లబ్ సభ్యులు విగ్రహాన్ని ప్రతిష్టించి, నవరాత్రి ఉత్సవాన్ని నిర్వహిస్తూంటారు. అందులో భాగంగానే మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన మొదటిసారి మొలుగు ప్రశాంత్ తన మిత్రబృందంతో కలిసి భారీ సంఖ్యలో కార్ల కాన్వాయ్‌తో భారీ వినాయకుని విగ్రహానికి సుభాషనగర్ చౌరస్తాలో ఘనంగా ఏర్పాటు చేసిన మంటపంలో ప్రతిష్టించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుజూరాబాద్ పట్టణంలో సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మున్సిపల్ కౌన్సిలర్లు పలు చోట్ల ఏర్పాటు చేసిన వినాయక మంటపాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కురుస్తున్న వర్షాలను సైతం లెక్కచేయకుండా అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక విగ్రహా ప్రతిష్టలు కన్నుల పండుగగా జరిగాయి. వినాయకుడి విగ్రహా ప్రతిష్ట పర్వదినాన నియోజకవర్గంలో గంట 30నిమిషాల పాటు భారీగా కురిసిన వర్షానికి చెరువులు, కుంటలు, కాలువల్లోకి సమృద్ధిగా వర్షపు నీరు చేరుకుంది. ఇక వినాయక నిమజ్జన రోజు నీళ్ల కరువు అనేది ఈ నియోజకవర్గంలో లేకుండా పోయింది. ప్రతియేట వినాయక చవితి పర్వదినాన ఈ ప్రాంతాల్లో వర్షాలు కురవడం ఆనావాయితీగా మారిపోయిందని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన

కమలాపూర్: ప్రభాత వార్త. కమలాపూర్ మండలం గూడూరులో నిబిళీ పథకం కింద రూ.10 లక్షలతో మంజూరైన మహిళా సంఘ భవనానికి సర్పంచ్ బండి వనజ కళాధర్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఈ భవన నిర్మాణ కాంట్రాక్ట్ ను వార్డు సభ్యులు శృతి వేణు, నాగరాజు తీసుకుని నాణ్యతతో పూర్తి చేస్తారని తెలిపారు. గ్రామ మహిళల ఆర్థిక స్వావలంబన, ఆత్మగౌరవానికి ఈ భవనం ప్రతీకగా నిలుస్తుందని, ఇందులో సమావేశాలు, కుట్టుమిషన్ వంటి ఉపాధి శిక్షణలు నిర్వహించుకోవచ్చని అన్నారు. గూడూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిధులను పారదర్శకంగా వినియోగిస్తామని, త్వరలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాల పనులు కూడా చేపడతామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాక మమత నాగరాజు, వార్డు సభ్యులు పిల్లల రాజు, గుడికందుల మధు, పాక రాజు, బయగాని సుమంత్, నద్దునూరి శివ, కుమ్మరి ప్రసాద్, బండి సుజాత నవీన్, గ్రామ ప్రజలు నాయకులు వినయ్ సాగర్, శివరామకృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు..

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు బాగుపడుతుందని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార కార్యక్రమాన్ని హరే రామ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అల్పాహార కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు ఉదయ 9:00 గంటలకే హాజరవుతారని పిల్లల తల్లితండ్రులు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ, ఇతర పనుల నిమిత్తం ఉదయం 8 గంటలలోపే పనులకు వెళ్లిపోవడం జరుగుతుందని కాబట్టి ముఖ్యమంత్రి దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు పౌష్టికంగా ఉండాలని నాణ్యమైన విద్యను అభ్యసించాలని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం పాలు అందిస్తున్నారు వారానికి 6 రోజులు పిల్లలకు అల్పాహారం ఇడ్లీ సాంబార్, పూరీ ఆలుకుర్మ, దోస, ఉక్మా, మిల్లెట్ ఇడ్లీ సాంబార్, బోండా 6 రకాల టిఫిన్స్ను అందించడం జరుగుతుంది అని మన పిల్లలు బాగా చదువుకోవాల ని విద్యావంతులు కావాలని మన ప్రాంతానికి గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులనుకోరారుబోయేరోజుల్లోముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్య ప్రమాణాలను పెంచడమే కాకుండా విద్యార్థులకు



ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, బంగారు రమేష్ ఉప సర్పంచ్ సుధాకర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్, రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్, సబ్బని రాజమల్లు సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి స్థానిక తహసిల్దార్ రాముడు మండల విద్యాధికారి మహేష్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు గాజన వీణ సదయ్య, పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విమలక్క 50 ఏళ్ల ప్రజా సాంస్కృతికోద్యమ ప్రస్థానాన్ని జయప్రదం చేయాలి

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యులు సి హెచ్. యాకుబ్

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ప్రజాకళాజాతర కరపత్రం ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త: అరుణోదయ విమలక్క 50 ఏళ్ల ప్రజా సాంస్కృతికోద్యమ ప్రస్థానాన్ని జయప్రదం చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యులు సి హెచ్. యాకుబ్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ప్రజాకళాజాతర కరపత్రం మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ, 196070 కల్లోల కాలంలో అరుణోదయ పురుడు పోసుకుందని, విప్లవోద్యమ నిర్మాణానికి పసిప్రాయం నుండే కామ్రేడ్ విమలక్క తన పాటల ప్రస్థానం మొదలుపెట్టిందని పేర్కొన్నారు. సమాజంలోని అన్నిరకాల వివక్షలపై సాంస్కృతిక పోరాటం సాగిస్తోందని తెలిపారు. విమలక్క 50 ఏండ్ల ప్రస్థానం సందర్భంగా సెప్టెంబర్ 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్ బాగ్ లింగంపల్లి ఆర్టీసీ కళ్యాణ మండపంలో అరుణోదయ 50 గంటల ప్రజా కళా జాతర నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ 50 గంటల ప్రజా కళా జాతరలో కవులు, కళాకారులు, విద్యావంతులు, రచయితలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రజా కళా జాతర సందర్భంగా అరుణోదయ విమలక్క ప్రజా



సాంస్కృతికోద్యమ ప్రస్థానం, విప్లవ సాంస్కృతీకోద్యమం దశా దిశ" అనే పుస్తకం వెలువరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, అరుణోదయ నాయకులు పద్మ, తిర్రి బాలకృష్ణ, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీవిముక్తి) పెద్దపల్లి జిల్లా కన్వీనర్ లలితక్క, కో కన్వీనర్ నూర్ భీ, స్వరూప, ఏఐఎఫ్టీయూ నాయకులు కోరేపు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలందరూ వినాయకుడి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ వినాయకుడి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు వేడుకున్నారు. పెద్దపల్లి పట్టణంలోని 5వ వార్డు టీచర్స్ కాలనీలోని గణనాథుడి మండపానికి ఆయన విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుంచాల విజయ మల్లికార్జున్ దంపతులు నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, టీచర్స్ కాలనీ వాసులు ప్రతి ఏటా ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కాలనీ వాసులకు, యువకులకు అభినందనలు తెలిపారు. ప్రజలందరూ కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉత్సవాలను జరుపుకోవాలని కోరుతూ అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, 5వ వార్డు కౌన్సిలర్ గుజ్జుల కుమార్, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, నాయకులు పిడుగు సంపత్, బండ లింగారావు, రాజి రెడ్డి, సతీష్, వెంకన్న, శ్రీనివాస్, తిరుపతి, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డిజిటల్ క్రాప్ బుకింగ్లో పంటల నమోదు



ఓదెల,ప్రభాతవార్త: వానాకాలం పంటల నమోదును డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా చేపడుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. పంట నమోదు వాలంటీర్లు క్షేత్రస్థాయిలో పంటలను సర్వే చేసి, డిజిటల్ క్రాప్ బుకింగ్లో రైతుల పంట వివరాలను నమోదు చేస్తారని పేర్కొన్నారు.వాలంటీర్లు పంట నమోదు చేసిన వెంటనే రైతుల భూమి పాస్బుక్కు లింక్ అయి ఉన్న మొబైల్ నంబర్కు సందేశం వస్తుందని తెలిపారు. పంట వివరాలు తప్పుగా నమోదై ఉంటే పంట ఉత్పత్తులను విక్రయించే సమయంలో ఐకేపీ (వరి), సీసీఐ (పత్తి) కేంద్రాల్లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. అలా గే పంట వివరాలు తప్పుగా నమోదైన రైతులు మాత్రమే సంబంధిత ఏఈఓ ను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ సూచించారు.

గోపరపల్లి విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ఓదెల, ప్రభాతవార్త: ఓదెల మండలం గోపరపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సర్పంచ్ మద్దెవెని రవియాదవ్ ఆధ్వర్యం లో దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థుల సంక్షేమం కోసం అవసరమైన సహకారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.



పెద్దపల్లి వార్త



నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

జూలపల్లి,ప్రభాతవార్త: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు జూలపల్లి పోలీసులు చర్యలు చేపట్టారు.మండలంలోని డీజే నిర్వాహకులను జూలపల్లి పోలీస్స్టేషన్కు పిలిపించి ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం వారిని తహసీల్దార్ (ఎమ్మార్వో) ఎదుట బైండోవర్ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సమయంలో డీజేలు ఎక్కడా వినియోగించరాదని నిర్వాహకులకు స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమించి డీజేలు ఏర్పాటు చేసి అధిక శబ్దంతో సౌండ్ పొల్యూషన్కు కారణమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని సూచించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా,శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉత్సవాలు నిర్వహించాలని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శాంతయ్య,కానిస్టేబుల్ ఈ. శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆధార్ అప్డేషన్ సేవలు ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆధార్ అప్డేషన్ సేవలను గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ప్రారంభించారు.గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేలా మూడు రోజుల పాటు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆధార్ సేవలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆధార్ కార్డులో పేరు,చిరునామా,ఇతర వివరాల్లో కరెక్షన్లు చేయడంతో పాటు చిన్నపిల్లలకు కొత్త ఆధార్ కార్డుల నమోదు వంటి సేవలు సాధారణ ప్రభుత్వ నిర్ణీత ఛార్జీలతో అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తొగరు శ్రీనివాస్ కోరారు.ఆధార్ సంబంధిత పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అవసరమైన పత్రాలతో గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి ఆధార్ సేవలను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెల్ల కనకయ్య,వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్,కల్లేపల్లి స్వామి, సంకేంద్ల చంద్రయ్య,తపాలా శాఖ అధికారి లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఇద్దరికి చూపు ప్రసాదించిన నేత్రదాత జల్లు లక్ష్మి



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల కేంద్రంలో గ్రామానికి చెందిన గెల్లు లక్ష్మి మృతిచెందగా, వంగ రాయమల్లు కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించడంతో వారు అంగీకరించారు. సదాశయ ఫౌండే షన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో, వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు సహకారంతో లక్ష్మి కార్నియాలను సేకరించి సికింద్రాబాద్ ఐ బ్యాంక్కు పంపించారు.నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించిన కుటుంబ సభ్యులు గెల్లు మల్లేశ్-రాజేశ్వరి, గెల్లు శ్రీనివాస్-రేఖ దంపతులను, అవగాహన కల్పించిన వంగ రాయమల్లును సర్పంచ్ కనికి రెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు అలాగే వారి సందర్భంగా కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

రైతన్నకు ఊరట

బీటలు వారిన నేలలకు వర్షాలతో మేలు..

దిగుబడి పెరుగుతుందంటున్న రైతాంగం

చొప్పదండి,ప్రభాతవార్త: రైతాంగం వేసిన పంటలకు వర్షాలు సరిగా కురియకపోవడంతో పంటలు నష్టపోయే ప్రమాదం పొంచి ఉండి ఇబ్బంది పడుతున్న రైతాంగానికి భారీ వర్షాలతో ఎంతో ఊరటను ఇచ్చాయి. ఈ మేరకు పలువురు రైతులు మొక్కజొన్న పంట, వరి పంటల ను ఎక్కువగా వేయడంతో వర్షాలు ముఖం చాటేయడంతో ఇబ్బంది పడ్డ రైతులకు, తీవ్రంగా పంట నష్టం పోతాం అనుకున్న రైతులకు కాలం కలిసి రావడంతో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ఒక్కసారి నష్టపోయే పంటలన్ని మంచి స్థితికి చేరుకోవడంతో రైతాంగం అంతా సంతోషాలను వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రక్క మొక్కజొన్న పంట ను వేసిన రైతులు వర్షాలు పడకపోవడంతో ఇక పంట అంతా నష్టపోతామని తీవ్ర ఆవేదంలో ఉన్న వారికి ఈ వర్షాలు ఎంతో ఊరకను ఇచ్చాయి. మరో ప్రక్క పత్తి పంట సాగుపై రైతన్న



ఎక్కువగా దృష్టి నిలిపి వేలాది ఎకరాల్లో పంటను వేయడంతో వర్షాలు పడకపోవడంతో పంట అంతా ఎరుపు రంగు ఎక్కి తీవ్రంగా నష్టపోయే దిశలో ఉన్న రైతులకు వరస వర్షాలతో ఎంతో మేలు జరిగింది. పెట్టిన పెట్టుబడి రాని పరిస్థితిలో భారీ వర్షాలతో పంటపై ఆశలు చిగురించి ఎక్కువ దిగుబడిపై రైతులకు ఆశలు రేకిస్తాయి. సగం దిగుబడి కూడా రాని పరిస్థితి ఏర్పడుతుందనుకున్న తరుణంలో సరైన సమయంలో వర్షాలు కురియడంతో వేసిన పంటపై రైతుల ఆశలు చిగురించాయి. దీంతో నష్టపోతామనుకున్నా పంటలు లాభాల బాటలు దిగుబడి వచ్చే పరిస్థితికి చేరుకోవడం శుభపరిణామం అంటూ రైతులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

సగం దిగుబడి కూడా రాదనుకున్నా



నాకున్న వ్యవసాయ భూమి లోని 4 ఎకరాల్లో మొక్కజొన్న పంటను వేసాను. వర్షాలు పడకపోవడంతో పంట అంతా నష్టపోతామని బాధపడుతున్న కారణంలో వర్షాలు కురియడం తో ఆశలు చిగురించాయి. సగం కూడా దిగుబడి రాదనుకున్న సమయంలో వర్షాలు పడడంతో పూర్తిస్థాయిలో దిగుబడి వచ్చే అవకాశం ఏర్పడింది.

గాండ్ల లక్ష్మణ్, మొక్కజొన్న పంట రైతు, మంగళంపల్లి

పత్తి పంట దిగుబడిపై ఆశలు వదులుకున్నా



ఎక్కువ దిగుబడి కోసం నాకున్న భూమిలో ని ఐదు ఎకరాల విస్తీర్ణంలో పత్తి పంటను వేశాను. పంట చిగురించే దశలో వర్షాలు పడకపోవడంతో పెట్టిన పెట్టుబడి తిరిగి రాదనుకొన్నాను. ఈ పరిస్థితుల్లో వరుసగా వర్షాలు కొరియడంతో ఎరుపు రంగులోకి మారే పంట వర్షాలతో పచ్చదనానికి చేరుకొని కాపు కాసే దశకు చేరుకుంది. మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉండటం శుభ పరిణామంగా భావిస్తున్నాను.

అమరగొండ రాకేష్, పత్తి రైతు, మంగళంపల్లి



మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ

మల్యాల,ప్రభాతవార్త: జనసేన పార్టీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా, జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా మల్యాల మండలంలో జనసేన పార్టీ నాయకులు దూడం శ్రీనాథ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకుల వల్ల చెరువులు, నదులు కలుషిత మవుతున్నాయని, పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి వినాయకులను మాత్రమే వాడాలనే పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మహమ్మద్ షబ్బీర్, చందు, కంటే అనిల్, అఖిల్, ముస్కు అనేందర్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



ఘనంగా ఇంజనీర్ల దినోత్సవ వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వల్లాల జగన్ అధ్వర్యంలో మంగళవారం ఇంజినీరింగ్ డే వేడుకలు మున్సిపల్ కార్యాలయంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రభానికి మున్సిపల్ చైర్మేన్ వడ్లూరి శ్రీనివాస్‌సరిత ముఖ్య అతిథిగా హాజరైనారు. డిస్ట్రిక్ట్ క్యాబినేట్ కోశాధికారి కొల్లూరి ఆనందం మాట్లాడుతు ఇప్పటి ఎలాంటి ప్రాజేక్ట్ నిర్మాణాలలో ఇంజినీర్ ఆఫీసర్స్ అద్భుతమైన నైపుణ్యాన్ని కనబరుస్తున్నారని అన్నారు. అధ్యక్షులు వల్లాల జగన్, సెక్రటరీ దూస రాములు మాట్లాడుతు పలు విలువైన రైల్వే, వాటర్, ఎయిర్ పోర్ట్ ల ప్రాజేక్ట్ నిర్మాణాలు అయిన తీరును చూస్తే ఇంజనీర్స్, నైపుణ్యాలు ఎంత చెప్పిన తక్కువేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వల్లాల జగన్, సెక్రటరీ దూస రాము, డి ఎస్ టి కొల్లూరి ఆనందం, డిస్ట్రిక్ట్ మైక్రో కోశాధికారి కొల్లూరి జితేందర్, మైక్రో మెంబర్స్ పెద్దిలక్ష్మికాంతం, తొడుపునూరి సత్యనారాయణ, గొల్లపెల్లి నరేష్ కుమార్ పాల్గొన్నారు.



ఇబ్బందులు తొలగించిన సర్పంచ్ రాజేశం

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండల పరిధిలోని రాగంపేట గ్రామంలోని 12 వార్డులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల దగ్గరలో గల బోర్ చెడిపోయి చాలా రోజులు అవుతున్న నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలు నేటి సౌకర్యంపై ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సర్పంచ్ మామిడి రాజేశం దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన సర్పంచ్ రాజేశం మంగళవారం యుద్ధ ప్రాతిపదికపై చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చా. ఆ ప్రాంత ప్రజలు నీటిని వినియోగించుకోవడంలో నిమగ్నం అయ్యారు. సమస్యకు వెంటనే స్పందించి నీటి సమస్యను తీర్చిన సర్పంచ్ మామిడి రాజేశం కు ఆ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

యువత సామాజిక సేవను అలవర్చుకోవాలి

యువజన సంఘాల సమితి అధ్యక్షులు బందారపు అజయ్ కుమార్

చొప్పదండి,ప్రభాతవార్త: యువత స్వచ్ఛంద కార్యక్రమాలను చేపడుతూ, సామాజిక సేవా కార్యక్రమాల పట్ల చైతన్యవంతులు కావాలని అప్పుడే యువత మంచి ఆలోచన విధానాలతో పాటు, సామాజిక గురుతర నేపథ్యాన్ని పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుందని ఆ దిశగా యువత ముందడుగు వేయాలని యువజన సంఘాల సమితి అధ్యక్షులు, రేవల్లి గ్రామ సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ కోరారు. రేవెల్లి సర్పంచ్ బంధారపు అజయ్ కుమార్, బిల్లాడి అనిల్ రెడ్డి, పోరండ్ల సతీష్ ల ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు బందారపు మధుసూదన్, మావురం శ్యాంసుందర్ రెడ్డి, ధనాకుల శ్రీకాంత్ రెడ్డి ల సమక్షంలో హనుమాన్ యువజన సంఘం అధ్యక్షులు గా ఒడ్నాల సిద్ధార్థ, ఉపాధ్యక్షులుగా సిపెల్లి వినయ్, బందారపు మనోజ్, ఊకంటి జితేందర్ రెడ్డి, గడ్డం ప్రేమ్ చందు, గ్యాజంగి సాయి, ప్రధాన కార్యదర్శిగా వంగపల్లి సంపత్, కార్యదర్శులుగా సుద్దాల సంజయ్, గ్యాజంగి వరుణ్, గడ్డం మణిదీప్ రెడ్డి, బిల్లాడి సాయి కృష్ణారెడ్డి, మునిగాల శ్రీకర్, గ్యాజంగి శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా వడ్నాల సాయి సిద్దు, సుద్దాల రామ్ చరణ్, కోశాధికారిగా గ్యాజంగి అనీష్ లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



చొప్పదండి వార్త



పేద విద్యార్థులకు ఆర్థిక చేయూతకై కృషి

రెడ్డి సంక్షేమ సంఘం ట్రెజరర్ యశ్వంత్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్న రెడ్డి విద్యార్థుల సంక్షేమం కోసం, ఆర్థిక చేయూతనివ్వడం కోసం కృషి చేస్తామని చొప్పదండి రెడ్డి సంక్షేమ సంఘం ట్రెజరర్ గుర్రం యశ్వంత్ రెడ్డి పేర్కొన్నారు. చొప్పదండి రెడ్డి సంక్షేమ సంఘం ట్రెజరర్ గా నియామకమైన యశ్వంత్ రెడ్డిని రెడ్డి యువజన నాయకులు ఘనంగా సన్మానించే సత్కరించారు. ఈ సందర్భంగా యశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం పలువురు వెనుకబడిన విద్యార్థుల కోసం కృషి చేయడమే కాక ఆర్థికంగా వారికి చేయూతనందించేందుకు ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు. పేద విద్యార్థులను ఆర్థికంగా చేయూతనందించేందుకు త్వరలో కార్యచరణ ప్రణాళికను తయారు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్త గంగారెడ్డి తో పాటు పలువురు యువజన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దివస్ వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకుంట లో హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంకణాల రాంరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు, జాతీయ స్థాయిలో సంభాషణలకు హిందీ భాష ఎంతో కీలకమని పేర్కొన్నారు.



అనంతరం పాఠశాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న హిందీ పండిట్ జి. సుజాతను ఉపాధ్యాయ బృందం ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హిందీ భాషా ప్రాముఖ్యతను తెలిపే పలు చార్టులు, టీఎల్ఎం ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ వేడుకల్లో సీనియర్ ఉపాధ్యాయులు ఉడుముల బాలరెడ్డి, అర్కల శ్రీనివాస్, ఒప్పుల కరుణాకర్, జంపాల వనితతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి అవార్డుకు ఎంపికైన శ్రీనివాస్

మల్యాల, ప్రభాతవార్త: ఫోటోగ్రఫీలో అత్యంత ప్రతిభ తోఇప్పటికే ఎన్నో అవార్డులు సాధించిన మల్యాల మండల కేంద్రానికి చెందిన ఉత్తమ ఫోటోగ్రాఫర్ మండలోజు శ్రీనివాస్ మరో సారి జాతీయ స్థాయి ఫోటోగ్రాఫర్ అవార్డు దక్కడంతో పాటు గోల్డ్ మెడల్ కు ఎంపికయ్యారు, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ నేషనల్ సలాన్ 2026 ఇటీవల నిర్వహించిన పోటీలలో శ్రీనివాస్ తీసిన కొమరవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి పెద్ద పట్నాల



జాతర లో జోగిని మాత ఫోటో జాతీయస్థాయి గోల్డ్ మెడల్ అవార్డుకు కి ఎంపికయింది, శ్రీనివాస్ ఇప్పటికే జాతీయస్థాయి ఉత్తమ ఫోటోగ్రాఫర్ గోల్డ్ మెడల్ అవార్డు సాధించగా చొప్పదండి ఎమ్మెల్యే సత్యం అందజేయగా, తాజాగా శ్రీనివాస్ ఫోటోకు జాతీయస్థాయి పోటీలలో అవార్డు సాధించి గోల్డ్ మెడల్ కు ఎంపికయ్యారు,

ఆహార యోగకు
ఆద్యుడు సామ ఎల్లారెడ్డి ఇక లేరు

వందలాది మంది ఆర్తనాదాల మధ్య కన్నీటి వీడ్కోలు



వేములవాడ రూరల్ ప్రభాత వార్త : వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన సామ ఎల్లారెడ్డి సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆహారమే ఆరోగ్యానికి మూలమని, సరైన ఆహారపు అలవాట్లతో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని కొనసాగించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించిన సామ ఎల్లారెడ్డి ఇక లేరు.గత పదేళ్లుగా సిద్దిపేటలో స్థిరపడిన సామ ఎల్లారెడ్డి ఆహార యోగ, ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ తనదైన ముద్ర వేశారు. ఆహారపు అలవాట్లు, జీవనశైలి, ఆరోగ్యం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అనేక మందికి మార్గదర్శకంగా నిలిచారు.తన ఆలోచనలు, సేవలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో సిద్దిపేటతో పాటు కరీంనగర్‌లో కూడా బ్రాంచ్‌లను ఏర్పాటు చేసి సేవలు అందించారు. ఆరోగ్యంపై అవగాహన పెంచుతూ, ఆహారం విషయంలో సరైన పద్ధతులను పాటించాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించేవారు.సామ ఎల్లారెడ్డి మృతి వార్త తెలియడంతో లింగంపల్లి గ్రామంతో పాటు సిద్దిపేట, కరీంనగర్ ప్రాంతాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయనను అభిమానించే వారు, శిష్యులు, సన్నిహితులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆర్తనాదాల మధ్య అంతిమ వీడ్కోలుసామ ఎల్లారెడ్డి అంత్యక్రియలకు వందలాది మంది హాజరయ్యారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అభిమానులు ఆయనను తలుచుకుంటూ కన్నీరుమున్నీరయ్యారు. తమకు ఆరోగ్యం, ఆహారంపై ఎన్నో విషయాలు నేర్పిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.ఆహార యోగపై ప్రత్యేక ముఆహారం కేవలం ఆకలి తీర్చుకోవడానికి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనానికి ప్రధాన ఆధారమనే సందేశాన్ని సామ ఎల్లారెడ్డి విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై చైతన్యం తీసుకురావడంలో ఆయన చేసిన కృషిని పలువురు గుర్తుచేసుకున్నారు.సామ ఎల్లారెడ్డి భౌతికంగా దూరమైనప్పటికీ, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమశిక్షణతో కూడిన జీవన విధానంపై ఆయన అందించిన సందేశాలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కుటుంబ సభ్యులు, అభిమానులు పేర్కొన్నారు.



ప్రజలకు సుఖసంతోషాలు కలగాలి..

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

వేములవాడ ప్రభాతవార్త: వినాయక చవితి సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భీమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో కొలువుదీరిన వినాయకుడికి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. అర్చకులు వేదాశీర్వచనం చేసి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.రాజన్న ఆలయ అభివృద్ధి పనులు వేగవంతంగా రూ.250 కోట్లతో కొనసాగుతున్న రాజన్న ఆలయ అభివృద్ధి పనుల్లో ఇప్పటికే 55 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఇటీవల రూ.99.40 కోట్ల నిధులు విడుదలయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించారు. ఎమ్మెల్యే వెంట ఈవో రమాదేవి, అధికారులు, వేద పండితులు పాల్గొన్నారు.

వైభవంగా వినాయక చవితి వేడుకలు

ఈవో రమాదేవి ప్రత్యేక పూజలు

వేములవాడ ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భాద్రపద శుద్ధ చవితిని పురస్కరించుకుని ప్రధాన ఆలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి శ్రీసూక్త, దుర్గాసూక్త సహిత ప్రత్యేక పూజలు నిర్వహించారు.మూలవిరాట్ లక్ష్మీ గణపతి స్వామివారికి వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి అథర్వశీర్ష హవనంతో అభిషేక పూజలు చేపట్టారు. అంతరాలయ పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో సాధారణ భక్తుల దర్శనం కోసం భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని మండపంలో గణపతి ప్రతిమను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు. అంతరాలయ పనుల దృష్ట్యా భక్తులు ఆలయ నిబంధనలను పాటిస్తూ దర్శనం చేసుకోవాలని అధికారులు కోరారు.





సాఫ్ట్‌బాల్ పోటీల్లో శాత్రాజుపల్లి విద్యార్థుల ప్రతిభ..

వేములవాడ ప్రభాత వార్త: వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటారు. సబ్‌జూనియర్స్ బాలుర విభాగంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శనతో రాష్ట్రస్థాయికి ఎంపికైన రాచర్ల వేణు, మొగిలి విష్ణు, గుడిసె ప్రవచన్, జిల్లా శివకుమార్, గుంటి మని చరణ్, రెండుమిద్దెల శ్రీహర్షలు బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కౌన్సిలర్ ఏనుగు జ్యోతి, తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయుడు లింగంపెల్లి రవిని వారు ప్రశంసించారు. క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.

దొడ్డి కొమరయ్య సినిమా పోస్టర్ ఆవిష్కరణ



బోయిన్ పల్లి ప్రభాత వార్త రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉన్న పాత బస్టాండ్ దగ్గర గల తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సినిమా వాల్ పోస్టర్ ని రాజన్న సిరిసిల్ల జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా సహ నిర్మాతలు ఆవిష్కరించారు. అనంతరం దొడ్డి కొమురయ్య సినిమా దర్శకుడు ఎం సేనాపతి మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య సినిమా ద్వారా తెలంగాణ వీరుల చరిత్రలు బయటికి రావడం ఎంతో సంతోషదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ గౌరవాధ్యక్షులు, విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఆకుల భూమయ్య, భోగి పద్మ, చిలుక శారద, మేకల జయరాములు, జిల్లా చైర్మన్ బింగి పాండు కుమార్, రాజన్న సిరిసిల్ల జిల్లా సహ నిర్మాతలు ఇతర జిల్లాల కార్యవర్గ సభ్యులు, సహనిర్మాతలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌ల ఫోరంలో చందుర్తికి పదవులు

చందుర్తి: ప్రభాతవార్త రాష్ట్ర ఉప సర్పంచ్ ల ఫోరం నుండి చందుర్తి మండలానికి పదవులు వరించా యి. చందుర్తి మండలం మర్రి గడ్డ ఉప సర్పంచ్ ఏరెడ్డి ప్రవీణ్ రెడ్డి కి రాష్ట్ర కార్యదర్శి పదవి. రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్య క్షులుగా నర్సింగాపూర్ ఉప సర్పంచ్ పూడూరి జీవన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా చందుర్తి ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి, చందుర్తి మండల ఉపాధ్యక్షులుగా మూడపల్లి ఉప సర్పంచ్ వట్టిమల్ల రవి ని నియమిస్తూ రాష్ట్ర ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల అధ్యక్షులు గంట మల్లేశం, మండల ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు.



వేములవాడ వార్త



రాజన్న ప్రసాదంగా 500 కోడెల పంపిణీ

వేములవాడ, ప్రభాతవార్త : రాజన్న ఆలయం ఆధ్వర్యంలో సన్న, చిన్నకారు, నిరుపేద రైతులకు రాజన్న ప్రసాదంగా 500 కోడెల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం తిప్పాపూర్ గోశాలలో ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ గరిమ ఆగ్రవాల్, ఈవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కౌన్సిలర్లు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అర్హులైన రైతులను ఎంపిక చేసి కోడెలను అందిస్తున్నట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. కోడెలను రైతులు రాజన్న ప్రసాదంగా భావించి సొంతింటి బిడ్డల్లా సంరక్షించాలని సూచించారు. అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కోడెల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వెటర్నరీ డాక్టర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు అనారోగ్య కోడెల కోసం ఒక ఎకరం స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు. వేములవాడలో 45 ఎకరాల్లో అధునాతన గోశాల ఏర్పాటుకు స్థలం గుర్తించినట్లు వెల్లడించారు. రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.250 కోట్లకు పైగా నిధులతో పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.



సమరయోధులు తిరుపతి రెడ్డికి నివాళులు

చందుర్తి: ప్రభాతవార్త ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు. నిజం రజకారులను ఎదిరించిన యోధుడు గడ్డం తిరుపతిరెడ్డి కి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో తిరుపతి రెడ్డి స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల పోశెట్టి, పెంట మల్లయ్య, నామాల శ్రీనివాస్, బింగిశంకర్, గొర్రె రామస్వామి, కుమ్మరి భాబు, కుమ్మరి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలి

చందుర్తి: ప్రభాతవార్త కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పసుల ప్రణయ్ కుమార్ ఎన్నిక కాగా గ్రామ శాఖ కార్యవర్గం మంగళవారం ఆది శ్రీనివాస్ ను కలిశారు. నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రణయ్ కుమార్ ను ప్రభుత్వ విప్ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి. మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్.జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గసికంటి ప్రభాకర్ నాయకులు లాండే తిరుపతి, లింగంపల్లి సత్తయ్య, పల్లి ప్రశాంత్ గౌడ్, లింగంపల్లి హన్మంత్, గొర్రె సంతోష్, ఎదురుగట్ల అజయ్, లాండే సత్తయ్య, బంటు శంకర్, రేగుల నారాయణ, గడ్డం దేవయ్య, రేగుల వెంకటేశం, పసుల సంతోష్, పడమటి మధు, సిరిసిల్ల ఆశయ్య, కట్కూరి రవి, పడమటి గంగారం, లాండే నందయ్య పకిడే ఉదయ్, గసికంటి సంతోష్, గడ్డం అన్వేష్ గౌడ్, కట్కూరి దేవానందం తదితరులు పాల్గొన్నారు.



తాపీ మేస్త్రీల శిక్షణను సద్వినియోగం చేసుకోండి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి

రామగిరి ప్రభాతవార్త నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. మంగళవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీలకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించి, అనంతరం ఆర్పీఎల్ (రికగ్నిషన్ ఆఫ్ ప్రైయర్ లెర్నింగ్) పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ఆధ్వర్యంలో, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ గోదావరిఖని కేంద్రం సహకారంతో జరిగింది.రామగిరి మండలానికి చెందిన 17 మంది తాపీ మేస్త్రీలు ఈ శిక్షణలో పాల్గొని శిక్షణ పూర్తి చేశారు. ఎన్ఏసీ గోదావరిఖని కేంద్రం ఇన్చార్జి బి. సంపత్ ఆధునిక నిర్మాణ పద్ధతులపై మేస్త్రీలకు శిక్షణ అందించారు. గోడల నిర్మాణం, సిమెంట్-ఇసుక సరైన నిష్పత్తి, ప్లాస్టరింగ్ పద్ధతులు, కాంక్రీట్ పనుల్లో నాణ్యత, నిర్మాణ ప్రదేశాల్లో పాటించాల్సిన భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చిలువేరు స్వామి మాట్లాడుతూ తాపీ మేస్త్రీలు తమ వృత్తిలో ఎంతో అనుభవం, నైపుణ్యం కలిగి ఉన్నారని, వారి నైపుణ్యాలకు అధికారిక గుర్తింపు కల్పించేందుకు ఆర్పీఎల్ (రికగ్నిషన్ ఆఫ్ ప్రైయర్ లెర్నింగ్) వంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. మేస్త్రీలు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిక్షణ అనంతరం నిర్వహించిన ఆర్పీఎల్ పరీక్షకు 17 మంది తాపీ మేస్త్రీలు హాజరయ్యారు. పరీక్షలో అర్హత సాధించిన వారికి తదుపరి దశలో ధ్రువపత్రాలు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.





కాల పరిమితి ముగియక ముందే కొత్త టెండర్ పిలువాలి

రామగిరి ప్రభాతవార్త రామగుండం ఆర్జీ3 ఏరియాలో ప్రైవేట్ సెక్యూరిటీ టెండర్ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న మంగళవారం ఆర్జీ3 జీఎం మధుసూదన్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రైవేట్ సెక్యూరిటీ టెండర్ కాలపరిమితి పూర్తయ్యేలోపు కొత్త టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని ఆయన కోరారు. ఎక్స్‌టెన్షన్ కాలం ముగిసిన తర్వాత టెండర్ ప్రక్రియ ఆలస్యం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జీఎం దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కొత్త టెండర్‌ను సకాలంలో పిలవడంతో పాటు వేతనాల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని ఐఎఫ్టీయూ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఏ. అనిల్, టీ. సతీష్, టీ. రాజేష్, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

డీజే నిర్వహకుల బైండోవర్

ముత్తారం, ప్రభాతవార్త: గణేష్ నిమజ్జన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదని ముత్తారం ఎస్ ఐ ఎన్.రవికుమార్ స్పష్టం చేశారు. ముత్తారం మండల పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం ముత్తారం మండల పరిధిలోని డీజే నిర్వాహకులను బైండోవర్ చేసి, గణేష్ నిమజ్జన ఊరేగింపుల సమయంలో డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రజలు, గణేష్ మండప నిర్వాహకులు, యువకులు పోలీస్ శాఖకు సహకరించి, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.



మంత్రిని కలిసిన ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు

రామగిరి ప్రభాతవార్త మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును పెద్దపల్లి జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఈగ ప్రశాంత్ మర్యాద పూర్వకం గా కలిశారు. ఇటీవల ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడిగా ఈగ ప్రశాంత్ ప్రకటించి నందు కు ఐ.టి., పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను ఆయన మర్యాధపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమము లో కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర్ రావు, సుంధిల్ల సర్పంచ్ నరేందర్ రెడ్డి, ముస్త్యాల సర్పంచ్ సుంకరి మహేష్, చందనపూర్ సర్పంచ్ కొం డమంజులశ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోషం, గ్రామశాఖ అధ్యక్షులు గర్రెపెల్లి ప్రవీణ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, మాజీ రామగిరి మండల ఎన్ఎస్ యు ఐ అధ్యక్షులు మోతుకూరి నవీన్ గౌడ్, మండల యువజన ఉపాధ్యక్షుడు ఎం.డి. షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

కడుపు నొప్పితో అస్వస్థత..

భార్యాభర్తలు మృతి ...

ఫుడ్ పాయిజన, మరే ఏమైనా కారణమా

మృతుల నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్ కు

పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిన అనంతరం పూర్తి వివరాలు : సిఐ





రామగిరి ప్రభాతవార్త : కడుపునొప్పితో అస్వస్థతకు గురైన భార్యాభర్తలు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన రామగిరి మండలంలో చోటుచేసు కుంది. మృతుడి స్నేహితులు, సహచరులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రం చాలా ఘాట్ జిల్లా లాంజీ తాలూకా ధర్మార గ్రామానికి చెందిన అజయ్ కుమార్ కారే, రెండు సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన దేనేశ్వరి కారే తో వివాహం జరగగా ఇద్దరు సెంటినరీ కాలనీ లో నివాసం ఉంటూ మేస్త్రి పని చేస్తూన్నారు. భార్యాభర్తల మధ్య ఎలాంటి గొడవలు లేవని, అందరితో కలిసిమెలిసి ఉండేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నెల 13న రాత్రి సుమారు 9 గంటల సమయంలో అందరూ కలిసి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించారు. అనంతరం అర్ధరాత్రి సమయంలో దినేశ్వరి కి కడుపులో నొప్పి రావడంతో తనతో ఉన్న వారికి విషయం చెప్పింది. కొద్దిసేపటి తర్వాత నొప్పి తగ్గుతుందని భావించి పడుకుంది. ఉదయం లేవగానే దినేశ్వరి,అజయ్ కుమార్ ఇద్దరు కడుపు నొప్పి వస్తుంది అని తెలపడంతో కారు లో ఇద్దరిని కమాన్ పూర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని సూచించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 14న ఉదయం సుమారు 10.20 గంటలకు అక్కడి వైద్యులు పరీక్షించగా అజయ్ కుమార్ అప్పటికే మృతి చెందాడని, చికిత్స పొందుతూ దినేశ్వరి మృతి చెందింది. అజయ్ కుమార్ మేనమామ చింతలాల్ దేవాహ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మంథని సీఐ స్వామి తెలిపారు. మృతులకు ఫుడ్ పాయిజన్ వల్ల మరణించారా..? వేరే ఏమైనా కారణాలు ఉన్నాయా అని పరిశీలిస్తున్నామని, పోస్టుమార్టం రిపోర్ట్ తో పాటు, మృతుల నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్ కి పంపించడం జరిగిందని,రిపోర్ట్ లు వచ్చిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంథని సీఐ స్వామి పేర్కొన్నారు.

విద్యార్థులు టిఫిన్స్, పాలు పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం కేశనపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం టిఫిన్స్, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ పెగడ తిరుమల కుమార్ హాజరై పిల్లలకు టిఫిన్స్, పాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగనమైన సదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, గ్రామస్తులున్నారు.



మంథని వార్త



కార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలి

రామగిరి ప్రభాతవార్త అన్ని కార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించి అధికారిక సమావేశాలకు అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించాలని ఆర్ జి 3 సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ దోమ్మటి కొమరయ్య అన్నారు. మంగళవారం ఆర్జీ3 ఏరియాలోని అన్ని గనులు మరియు డిపార్ట్‌మెంట్ల లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మెమోరాండాలు అందజే యడం జరిగింది. బ్రాంచ్ నాయకులు ఎద్దు కుమార్, ఎం. వెంకటేశ్వర్లు, ఆసరి మహేష్, అహ్మద్ పాషా, ప్రభాకర్, వేణుగోపాల్, దేవర రవికుమార్, జగదీశ్, పి.మల్లి కర్జున్ ,ఇందూరు శ్రీనివాస్, బడికల రాజేష్, నరేష్, బి .రాయమల్లు, జీ.మీనయ్య, రవికిరణ్,సునీల్,శ్రీనివాస్, ప్రవీణ్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



బాడి బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన ఐఈడి జియం

రామగిరి ప్రభాతవార్త రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని పర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ నందు ఆర్.జి3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి బాడిబిల్డింగ్. వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఏరియా ఐఈ డి జియం బి.టి.మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లా లన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బుర్ల సదానందం, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఈ నెల 18న మండల స్థాయి సమీక్ష సమావేశం ఎంపీడీవో శైలజ రాణి



రామగిరి ప్రభాతవార్త రామగిరి మండల స్థాయి సమీక్ష సమావేశం ఈనెల 18 న శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శైలజ రాణి తెలిపారు. కావున ఇట్టి సమావేశము నకు అన్ని గ్రామ పంచాయతీ సర్పంచు లు మరియు మండల స్థాయి అధికారులు సకాలములో హాజరు కావాలని కోరారు.

పర్యావరణ హితానికి సై.. మట్టి గణపతికి జై!

లక్ష్మీపూర్‌లో అన్ని మండపాల్లో మట్టి గణపతుల ప్రతి



గొల్లపల్లి, ప్రభాతవార్త: భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మండలం లోని లక్ష్మీ పూర్ గ్రామస్థులు ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన అన్ని వినాయక మండపాల్లో మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడం ద్వారా పర్యావరణహిత పండుగకు శ్రీకారం చుట్టారు.సోమవారం నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైన సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలను భాజాభజంత్రీలు, డీజేలు, మహిళల మంగళహారతులతో ఘనంగా మండపాలకు తరలించారు. కాగా లక్ష్మీపూర్‌లో మాత్రం అన్ని మండపాల్లో మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్ఠించడం ప్రత్యేకంగా నిలిచింది.రసాయనిక రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల జలవనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ కాసం రాజశేఖర్ ఆధ్వర్యంలో మండప నిర్వాహకులు, గ్రామస్థులను చైతన్యపరుస్తూ మట్టి గణపతుల ప్రతిష్ఠకు ప్రోత్సాహం అందించారు.మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు నీటి వనరులను పరిరక్షించ వచ్చనే సందేశాన్ని గ్రామస్థులు చాటిచెబుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజశేఖర్ మాట్లాడుతూ పిఓపి విగ్రహాల వలన వాతావరణ కాలుష్యం తో పాటు నీటి కాలుష్యం పెరిగి మనుషులు మూగజీవాల ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందని పర్యావరణ కాలుష్య నిర్మూలనకు ప్రతి ఒక్కరు మట్టి గణపతి లను ప్రతిష్ఠించాలని కోరారు.పండుగల సందర్భంగా పర్యావరణానికి హాని కలగకుండా ప్రతి ఒక్కరూ మట్టి, పర్యావరణహిత వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని గ్రామస్థులు కోరుతున్నారు. లక్ష్మీపూర్‌లోని అన్ని మండపాల్లో మట్టి గణపతుల ప్రతిష్ఠకు ముందడుగు వేసిన సర్పంచ్ కాసం రాజశేఖర్‌తో పాటు గ్రామస్థులు, మండప నిర్వాహకులను పర్యావరణ ప్రేమికులు అభినందిస్తున్నారు.



హామీలను అమలు చేయాలని డిమాండ్

ధర్మపురి, ప్రభాతవార్త: ఎస్టీ వర్గాలకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎస్టీ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచనల మేరకు ధర్మపురి మండల కేంద్రంలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు అయ్యోరి రాజేష్‌కుమార్, నాగవత్ తిరుపతినాయక్ లు ముఖ్యఅతిథిలు గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బండారి రంజిత్, సంగి శేఖర్, చిలువేరి శ్యామ్‌సుందర్, చుక్క రవి, తరాల కార్తీక్, అనంతుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా సామూహిక విశ్వకర్మ వ్రతం

గొల్లపల్లి, ప్రభాతవార్త: విశ్వకర్మ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని గాయత్రి మాత విశ్వబ్రాహ్మణ సంఘం లో మంగళవారం సామూహిక విశ్వకర్మ వ్రత కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన వ్రతంలో మహిళలు మంగళహారతులతో పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.వ్రత కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి మాత విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పోలికల రాజగణేష్, ప్రధాన కార్యదర్శి దేవరకొండ కర్ణాకర్, పట్టణ యూత్ అధ్యక్షులు తిప్పర్తి కుమార్, సజ్జనపు రవి, శ్రీకోటి నీలకంఠం, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో కొలువుదీరిన గణనాథులు

ధర్మపురి, ప్రభాతవార్త: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ధర్మపురి క్షేత్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గణనాథులు భక్తిశ్రద్ధలతో కొలువుదీరారు. గణపతి విగ్రహాలను నిర్వాహకులు ఒకటి, రెండు రోజుల ముందుగానే భక్తుల సందడి, డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చారు. సోమవారం ఆయా మండపాల్లో గణపతి విగ్రహాలను శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో గణనాథులు కొలువుదీరారు. మండపాలను ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దీంతో మండలంలోని గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది.



మతసామరస్యానికి ప్రతీకగా ముస్లిం దంపతులు వినాయకుడి దర్శనం



పెగడపల్లి, ప్రభాతవార్త: మతసామరస్యం, సోదరభావానికి ప్రతీకగా నిలిచే ఘటన పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎనిమిది, తొమ్మిదో వార్డు సభ్యులు షేక్ సమ్రీన్, షేక్ హైదర్ దంపతులు రాయల్ కింగ్స్ యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు వినాయకుడిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దంపతులు వినాయకుడికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. హిందూ ముస్లిం సోదరభావాన్ని చాటుతూ అందరం భారతీయులమేనని, దేవుడు ఒక్కడే. రూపాలు వేరని వారు పేర్కొన్నారు. మతాలకు అతీతంగా ఐక్యతను చాటిన దంపతుల తీరును రాయల్ కింగ్స్ యూత్ సభ్యులు అభినందించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పేపర్ల విష్ణుగౌడ్, ఎన్నం శ్రీనివాస్, అందే గంగాధర్, జంజూరు మహేష్, తొంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయం తహసిల్దార్ ఎండి మజీద్



గొల్లపల్లి, ప్రభాతవార్త: నిరుపేదలకు కంటి చూపు అందించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తహసిల్దార్ ఎండి మజీద్ అన్నారు. రంగధామునిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి పరిసర గ్రామాల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో శిబిరాన్ని నిర్వహించారు.తహసీల్దార్ మహమ్మద్ మాజీద్, ఎంపీడీవో రవీందర్ రావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్, సర్పంచ్ జెల్లా అఖిలఅనిల్ కుమార్‌లు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఉచితంగా నేత్ర వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు.శిబిరంలో 82 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించగా, 41 మందిని కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఎంపికైన వారిని ప్రత్యేక బస్సులో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. వారికి ఆపరేషన్లు, లెన్సులు, మందులు, కళ్లద్దాలు, రవాణా తదితర సేవలను లయన్స్ క్లబ్ ఉచితంగా అందిస్తోంది.శిబిరానికి వచ్చిన రోగులు, వారి సహాయకులకు సర్పంచ్ జెల్లా అఖిలఅనిల్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కాశ అంజలి గంగాధర్, కాసం రాజశేఖర్, లయన్స్ క్లబ్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్, కోశాధికారి సట్ట సురేష్,పూర్వ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,కార్యదర్శి నరహరి, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, ఉప సర్పంచ్ ఏనగందుల శ్రీనివాస్, కొంచెట్టి తిరుపతి, నరిమెట్ల లక్ష్మి, కాసరపు సతీష్ గౌడ్, నల్యాల లక్ష్మి, నలువాల భాగ్య, వేములవాడ లాస్య, ఎనగందుల కమలాకర్, సభ్యులు, రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త





ఆలయ ప్రహరీకి నిధులు మంజూరు చేయాలి

పెగడపల్లి, ప్రభాతవార్త: నంచర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ ఆలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, ఈత తాటివనం పెంపకానికి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ గౌడ సంఘం సభ్యులు మంగళవారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్ ఆధ్వర్యంలో ఈ వినతిని అందజేశారు.వారి వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించి, ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధులు సకాలంలో మంజూరు చేస్తానని, ఈత తాటి వనం పెంపకానికి స్థలం కోసం సంబంధిత ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఒరగల శ్రీనివాస్, ఆకుల విష్ణు, చెట్ల కిషన్, చాట్ల విజయభాస్కర్, నంచర్ల గౌడ సంఘం అధ్యక్షుడు బాలసాని రఘుపతి, సంఘం పెద్దలు బాలసాని నరసాగౌడ్, చేపూరి భూమాగౌడ్, చేపూరి సంతోష్‌గౌడ్, బుర్ర అశోక్, రంగు ప్రభాకర్, బండి వెంకన్న, రంగు మల్లేశం, పెరుమాండ్ల హనుమాన్లు, తాళ్లపల్లి రమేష్, పల్లె రాములు, పులి రాములు, బుర్ర చిన్న సత్యం, పచ్చిమట్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

ధర్మపురి, ప్రభాతవార్త: సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ మంగళవారం బీజేపీ ధర్మపురి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్, సురేందర్, శ్రీనివాస్, రామన్న, సత్యనారాయణ, ప్రణీత్, సూరజ్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి ఏడుగురు అరెస్ట్

పెగడపల్లి, ప్రభాతవార్త: పెగడపల్లి మండలం రామభద్రునిపల్లె గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై పెగడపల్లి పోలీసులు దాడి చేసి ఏడుగురిని అరెస్ట్ చేసినట్టు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన దాడిలో మూడు కార్డులతో పేకాట ఆడుతున్న ఏడుగురు పోలీసులకు పట్టుబడ్డారు.వారి వద్ద నుంచి రూ. 41,250 నగదు, ఏడు మొబైల్ ఫోన్లు, ఏడు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

నృసింహుడిని దర్శించుకున్న జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు

ధర్మపురి, ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని జాతీయ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ జాటోత్ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన సంప్రదాయం ప్రకారం ఆలయ అధికారులు పూర్ణకుంభం, మేళతాళాలతో ఆయనకు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనం అందించారు. అనంతరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రం, ప్రసాదంతో పాటు చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ రాంనర్సింహారెడ్డి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలి

గణేష్ వేడుకలకు పట్టిష్ట భద్రతకల్పించాలి

కరీంనగర్ టౌన్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన రాజన్న జోన్3 డిఐజి సన్ ప్రీత్ సింగ్ సి పి గౌస్ అలం

క్రైమ్, ప్రభాతవార్త : గణేష్ చతుర్థి వేడుకలకు పటిష్ట భద్రత కల్పించాలని, బాధితులకు సత్వర న్యాయం అందించాలని రాజన్న జోన్3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా కరీంనగర్ టౌన్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) కార్యాలయాన్ని మంగళవారం సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ, రాజన్న జోన్3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కలిసి తనిఖీ చేశారు. కార్యాలయానికి చేరుకున్న ఉన్నతాధికారులకు పోలీస్ అధికారులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం అధికారులు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిధిలోని నేరాల రికార్డులు, పెండింగ్ కేసులు, సీసీటీఎన్ఎస్ నిర్వహణ, శాంతిభద్రతల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు నిరంతరం



అందుబాటులో ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. రానున్న వినాయక చవితి వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అత్యంత ప్రశాంత వాతావరణంలో వేడుకలు పూర్తయ్యేలా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ సి.హెచ్. వెంకటస్వామి, టౌన్ ఇన్‌స్పెక్టర్లు రామచందర్ రావు, తిరుమల్, పుల్లయ్యలతో పాటు డివిజన్ పరిధిలోని ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి ప్రజలు, వ్యాపార వర్గాలు సహకరించాలి

ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లిలో జరుగుతున్న రోడ్డు వెడల్పు, పనుల పరిశీలన

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రజలు, వ్యాపార వర్గాలు సహకరించాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా నుండి మజీద్ వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు, సుందరీకరణ పనులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో జెండా చౌరస్తా నుండి మజీద్ చౌరస్తా వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణంతో పాటు రెండు పక్కల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. గత కొన్ని రోజుల నుండి రోడ్డు పనులు జరుగుతున్నాయని, బుధవారం నుండి డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరుగుతుందని, వినాయక చవితి నిమజ్జనం లోపు రోడ్డు పనుల్లో ఎలాంటి సమస్యలున్నా పరిష్కారం చేస్తామని వెల్లడించారు. రోడ్డు వెడల్పు కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. రోడ్డు 80 అడుగులు



ఉండాలని ఉన్నప్పటికీ, ప్రజల ఆలోచన మేరకే, వ్యాపారస్తుల అభిప్రాయం తో 55 అడుగులకు కుదించడం జరిగిందని అన్నారు. జెండా చౌరస్తా నుండి మసీదు వరకు నూతనంగా నిర్మించే రోడ్డు పెద్దపల్లి పట్టణానికి తలమానికంగా ఉంటుందని, పట్టణ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి జెండా చౌరస్తా ప్రాంతానికి షాపింగ్ కోసం వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకుం టామని, రోడ్డు వెడల్పు పనులకు వ్యాపార వర్గాలు, ప్రజలందరూ సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు, ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

ప్రమాదాన్ని తలపిస్తున్న విద్యుత్ తీగలు

పదేపదే తెగి వేలాడుతున్న వైనం..

చిన్నారులు, వాహనదారులకు ముప్పు

గణపతి నిమజ్జన మార్గం కావడంతో మరింత ఆందోళన

శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు గ్రామస్థుల వినతి

చొప్పదండి, ప్రభాతవార్త: రుక్మాపూర్‌లో విద్యుత్ తీగలు గ్రామస్థులను భయాందోళనకు గురిచేస్తు న్నాయి. చొప్పదండి మండలం రుక్మాపూర్‌లోని 12వ వార్డులో సాయిల రాజు ఇంటి వెనుక భాగంలో ఉన్న విద్యుత్ వైర్లు తరచూ చెడిపోతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతోపాటు పలుమార్లు తీగలు మధ్యలో తెగి కిందికి వేలాడుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. దీంతో అటుగా రాకపోకలు సాగించే ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు, విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు.ఈ మార్గంలో పాఠశాల బస్సులు, ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. విద్యుత్ తీగలు కిందికి వేలాడు తున్న సమయంలో ప్రమాదవశాత్తూ వాహనాలకు తగిలినా, ఎవరైనా వాటిని తాకినా తీవ్ర ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా తీగలు పదేపదే దెబ్బతినడంతో షార్ట్‌సర్క్యూట్ సంభవించే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్థులు పేర్కొన్నారు.



తాత్కాలిక చర్యలతో సరి కాదు..

విద్యుత్ తీగలు తెగిన ప్రతిసారీ తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకోవడం కాకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు. పాత వైర్లను తొలగించి, అవసరమైన చోట కొత్త వైర్లు ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్ లైన్లను సురక్షితంగా అమర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందుగానే అధికారులు స్పందించి ముప్పును నివారించాలని కోరుతున్నారు.

నిమజ్జన మార్గం ఇదే..

మరోవైపు త్వరలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో స్థానికులు మరింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రుక్మాపూర్‌లో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించే ప్రధాన మార్గాల్లో ఇది ఒకటని గ్రామస్థులు తెలిపారు. నిమజ్జన సమయంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు, చిన్నారులు ఈ మార్గంలో రాకపోకలు సాగించే అవకాశం ఉంది. ఈ సమయంలో విద్యుత్ తీగలు వేలాడుతూ ఉండటం ప్రమా దకరమని పేర్కొన్నారు. ఊరేగింపులు సజావుగా జరిగేలా ముందస్తుగా విద్యుత్ లైన్లను పరిశీలించి, ప్రమాదకరంగా ఉన్న వైర్లను సరిచేయాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ట్రాన్స్‌కో ఏఈ స్పందించి సమస్యను పరిశీలించి తాత్కాలిక మరమ్మతులతో కాకుండా శాశ్వత ప్రాతిపదికన విద్యుత్ లైన్లను సరిచేయాలని గ్రామస్థుల, సర్పంచ్, ఉపసర్పంచ్ విద్యుత్ అధికారులను కోరారు. గణపతి నిమజ్జనానికి ముందే సమస్యను పరిష్కరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జాతీయ స్థాయి పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థులు..

రామడుగు, ప్రభాతవార్త: రామడుగు మండలం లోని గోపాలరావుపేట గ్రామంలోని ఆల్ ఫోర్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి రాకెట్ బాల్ పోటీలలో ఎనిమిదవ తరగతికి చెందిన ఎన్.అక్షయ రెడ్డి,ఎం సౌమ్య, 9వ తరగతి చెందిన విద్యార్థి ఎన్.యస్వంత్ జూనియర్ విభాగంలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పంజాబ్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు ముఖ్య అతిథిగా విద్యాసంస్థల అదినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు.





రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్, యోగా పోటీలకు సన్‌షైన్ విద్యార్థుల ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెగడపల్లి సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ అద్భుత ప్రతిభ చాటుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ స్పష్టం చేశారు. కూనారం గ్రామానికి చెందిన కోడారి శ్రీహంష్, కోడారి శ్రీనిధి చిన్న వయసులోనే క్రీడలపై ఆసక్తితో ముందుకు సాగుతున్నారని తెలిపారు. జిల్లాస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో రాణించిన 6వ తరగతి విద్యార్థి శ్రీహంష్, ఈ నెల 17, 18, 19 తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొంటున్నాడని పేర్కొన్నారు. అలాగే 3వ తరగతి చదువుతున్న అతని చెల్లెలు శ్రీనిధి ఇటీవల జరిగిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైందని వెల్లడించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని పాఠశాల యాజ మాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆకాంక్షించారు.

కడసారి వీడ్కోలుకూ కష్టాలే

ట్రాక్టర్లలో మృతదేహాల తరలింపు



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ సంగంపల్లి గ్రామంలో స్మశాన వాటికకు వెళ్లే రహదారి అధ్వానంగా మారడంతో గ్రామ స్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామంలో ఏ వ్యక్తి మరణిం చినా కడసారి వీడ్కోలు పలికేందుకు ఇదే మార్గం గుండా వెళ్లాల్సి రావడం తో, శవాన్ని మోసేవారు,బంధువులు తీవ్ర నరకయాతన అనుభవి స్తున్నామని గ్రామస్తులు వాపోతున్నారు.దారి పొడవునా గోతులు, అస్తవ్య స్తమైన పరిస్థితులు ఉండటంతో కనీసం నడవలేని పరిస్థితి నెలకొంది. కాలి నడకన మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు వీలు కాకపోవడంతో,చివరికి గ్రామ పంచాయతీ ట్రాక్టర్లలో మృతదేహాన్ని స్మశాన వాటికకు తరలించాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. మరణించిన వేళ కూడా ఇటువంటి అవస్థలు పడాల్సి రావడంపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి స్మశాన వాటికకు పక్కా రహదారిని నిర్మించి తమ ఇబ్బందులను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విశ్వహిందూ పరిషత్ మండల నూతన కమిటీ ఎన్నిక

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాత వార్త: స్థానిక అయ్యప్ప దేవాలయ ఆవరణలో విశ్వహిందూ పరిషత్ (వి.హెచ్.పి) కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర సేవా ప్రముఖ్ కోమల్ల రాజేందర్ రెడ్డి, రాష్ట్ర గోరక్ష సంపర్క్ ప్రముఖ్ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఉప్పల శ్యామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



మండల అధ్యక్షుడిగా కంకణాల రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గీసుకొండ కిషన్, కార్యదర్శిగా భాషాబోయిన చంద్రయ్య, గోరక్ష ప్రముఖ్‌గా రావుల సురేష్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా గోరక్ష ప్రముఖ్ రావుల అనిల్, పట్టణ అధ్యక్షుడు కొమురవెల్లి రాజు, కార్యదర్శి కనకం శ్రీనివాస్ తదితరులతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎం సహాయ నిధి

రూ.20 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త: వేములవాడ రూరల్ మండల పరిధిలోని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందింది. వేములవాడ పట్టణంలోని తన నివాసంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రూ.20 లక్షల విలువైన 50 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. అనారోగ్యం, వైద్య ఖర్చులు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.అత్యవసర వైద్య పరిస్థితుల్లో కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.





ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, సంబంధిత ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుందా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వకుళభరణం శ్రీనివాస్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరుకలు..

ప్రభాత వార్త కోనరావుపేట కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాల నకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలతో ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి వలస వస్తున్నారు.అని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు మంగళవారం కొనరావుపేట మండల కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ జింక రేవతి కరుణాకర్ తోపాటు పలువురు ప్రభుత్వ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



సింగిల్ విండో చైర్మన్ కు ఘన సన్మానం

బోయిన్ పల్లి ప్రభాత వార్త కోరేం సింగిల్ విండో చైర్మన్ గా నియామకమైన వన్నెల మమత రమణారెడ్డి ని కోరేం సింగిల్ విండో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విలాసాగర్ సర్పంచ్ ఏనుగుల కనకయ్య,మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్ , బోయినిపల్లి మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ. సాంబ లక్ష్మిరాజు, కాంగ్రెస్ నాయకులు ఏం రెడ్డి.సురేందర్ రెడ్డి. జవ్వాజి ధనుంజయ్ నేరెళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ యూత్ ఆధ్వర్యంలో పర్యావరణ స్నేహంతో మట్టి గణపతి పూజలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయిన్ పల్లి మండలం తడగొండ గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా మట్టి గణపతిని ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ, ప్రకృతి, పర్యావరణాన్ని కాపాడాలనే సదుద్దేశంతో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి గణపతిని పూజిస్తున్నామన్నారు. మట్టి వినాయకుడిని పూజించడం వల్ల నీటి కాలుష్యం జరగదని, భక్తితో పాటు సామాజిక బాధ్యతను కూడా చాటుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.బొజ్జ గణపయ్యకు భక్తిశ్రద్ధలతో పూజలు అందించడం చాలా సంతోషంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా శేఖర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం తడగొండ గ్రామ గౌడ సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం ఎల్లమ్మ ఆలయం వద్ద జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడిగా ఉయ్యాల శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్ గా ఉయ్యాల బాలాజీ, క్యాషియర్ గా నాగుల అరవింద్, ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాల తిరుపతి, కార్యదర్శిగా బొడిగ నవీన్, గౌరవ అధ్యక్షులుగా నాగుల ప్రశాంత్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బత్తిని లక్ష్మయ్య, ఉయ్యాల బాలరాజు, వంగ తిరుపతి, బండారి మహేందర్, నాగుల పరుశురాం, ఉయ్యాల అనిల్, చింతలకోటి పరశురాం, చింతలకోటి రమేష్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం

బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయిన్ పల్లి మండలం లో తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున వార్డు సభ్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో వార్డు సభ్యులకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తక్షణమే అమలు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులు ఎంతో సేవలు చేస్తున్నారని వారి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వార్డు సభ్యులకు గౌరవ వేతనాలు, ప్రత్యేక ఇన్సూరెన్స్, వార్డు సభ్యులు అకాల మరణం చెందితే వారికి పరిహారం లాంటి పలు అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. త్వరలో ఇందిరా పార్కు వేదికగా వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



మద్యం మత్తులో యువకుడి మృతి

మర్రిపల్లిలో విషాద ఘటన.. కేసు నమోదు



వేములవాడ రూరల్ ప్రభాత వార్త: వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గొర్రె అవినాష్ (22), తండ్రి శంకరయ్య, మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఈ ఘటనపై తండ్రి శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ రూరల్ ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. అవినాష్ తన వృత్తి ద్వారా వచ్చిన ఆదాయాన్ని మద్యం సేవించేందుకు, ఇతర ఖర్చులకు వినియోగిస్తున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మద్యం సేవించడం మానుకోవాలని తల్లిదండ్రులు పలుమార్లు సూచించినప్పటికీ అతడు వినలేదని పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మద్యం సేవించిన అనంతరం ఇంట్లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదులో పేర్కొన్నారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

వేములవాడ వార్త



బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే సత్యం పరామర్శ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం మంగళవారం బోయినపల్లి మండలం బూరుగుపల్లి గ్రామంలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామానికి చెందిన తాళ్లపల్లి లత పుట్టుకతో అంగవైకల్యంతో ఉన్న నలిమెల మహేందర్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే స్వయంగా పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం బాధిత కుటుంబాలకు మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. కష్టకాలంలో ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్, మార్కెట్ చైర్మెన్ బోయిని ఎల్లేష్ యాదవ్ , సెస్ డైరెక్టర్ కొట్టే పల్లి సుధాకర్ సర్పంచులు నల్ల మోహన్ , నాయకులు రమణ రెడ్డి , కొలుపుల ప్రవీణ్,సింగల్ విండో డైరెక్టర్ సతీష్ ,రమేష్ ,నగేష్ ,ఎమిరెడ్డి సురేందర్ రెడ్డి, సాంబ లచ్చయ్య,ముచ్చ శేఖర్ రెడ్డి ,ఉప సర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య ,నాగార్జున, అతికం చంద్రయ్య గౌడ్,గంగయ్య , ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త :: బోయిన్ పల్లి మండలం లోని స్తంభం పల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు వ్యాధులు ప్రబల కుండా ఉండాలంటే అప్రమత్తత అవసరం అని తెలిపారు.ఇళ్ల వద్ద ఖాళీ డబ్బాల్లో వర్షం నీళ్లు నిలవకుండా చేయాలని,దోమల వ్యాప్తిని అరికట్టాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే కఠిన చర్యలు : ఎస్ఐ మోతీరాం నాయక్.

రుద్రంగి ప్రభాత వార్త :ప్రభుత్వ ఆస్తులు ఎవరు ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మోతీరాం నాయక్ హెచ్చరించారు.రుద్రంగి మండల కేంద్రానికి చెందిన దర్నా ఎల్లయ్య అనే వ్యక్తి నాగారం చెరువుకు వెళ్ళే దారిని ధ్వంసం చేసాడంటూ ఇదే గ్రామానికి చెందిన నంద్యాడపు అంజయ్య స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించాడు. భాదితునికి నాగారం చెరువుకు వెళ్ళే దారిలో రెండున్నర ఎకరాల సాగుభూమి ఉందని, అతను ప్రతి రోజు ఆ పొలం వద్దకు వెళ్తడని, అటుగా వెళ్ళకుండా ఆ భూమి నాదంటూ దారిని జేసిబీ తో ధ్వంసం చేసాడని, ఎందుకు ఇలా చేసావని భాదితుడు అడుగగా దుర్భుషలాడని భాదితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు. సంఘటన స్థలానికి వెళ్ళి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

